AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 233 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 05-10-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,



తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు.. సుప్రీంకోర్టులో పిటిషన్



నీరవ్ మోదీని భారత్‌కు అప్పగించేందుకు గ్రీన్ సిగ్నల్

# 'కేంద్ర ప్రభుత్వ ఇమేజ్ పెంచే ప్రయత్నం చేయాలి'

## తెలంగాణ లో అధికారంలో బీజేపీ రావాలి

- ★వర్తమాన ప్రజల ఆలోచనలకు అనుగుణంగా చట్టాలు తేవాలని మోదీ ఆలోచన'
- ★కేంద్ర ప్రభుత్వ స్టాండ్ బలంగా వినిపించేందుకు ఎఫర్ట్ పెట్టాలి
- ★తెలంగాణ లో అధికారంలో బీజేపీ రావాలి అంటే అందరం కలిసి కట్టుగా పని చేయాలి
- ★కొత్త సమస్యలు వచ్చే అవకాశం ఉంది
- ★వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలి
- ★బ్రిటిష్ చట్టాలు ఇప్పటికి అమలు అవుతున్నాయి



హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వ ఇమేజ్ పెంచే ప్రయత్నం చేయాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. నగరంలో (శుక్రవారం, అక్టోబర్ 3వ తేదీ) బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో లీగల్ సెల్ సమావేశమైంది. ఈ కార్యక్రమానికి కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవల్ ముఖ్య అతిథిగా హాజరు కాగా, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీలు కె. లక్ష్మణ్, రఘునందన్‌రావు, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ' కేంద్ర ప్రభుత్వం ఇమేజ్‌ను పెంచేందుకు పార్టీలోని ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి. కేంద్ర పాలసీలకు అనుగుణంగా మిగతా..2లో



# ఇండియా జోలికొస్తే మీకే నష్టం..

## అమెరికాకు పుతిన్ హెచ్చరిక

- భారత్‌పై అమెరికా ఒత్తిడిని తీవ్రంగా విమర్శించిన రష్యా అధ్యక్షుడు
- భారత్ ఎన్నటికీ తలవంచదని, అవమానాన్ని సహించదని స్పష్టీకరణ
- ప్రధాని మోదీ తన స్నేహితుడని, ఆయన అలాంటి నిర్ణయాలు తీసుకోరని వ్యాఖ్య
- అమెరికా హెచ్చరికలకు భయపడితే భారత్‌కు 10 బిలియన్ డాలర్ల నష్టమన్న పుతిన్
- భారత్‌తో వాణిజ్య లోటును సరిచేస్తామని పుతిన్ హామీ



ఢిల్లీ: రష్యాతో ఇంధన వాణిజ్యం తగ్గించుకోవాలంటూ భారత్‌పై అమెరికా తెస్తున్న ఒత్తిడిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్రస్థాయిలో మండి పడ్డారు. భారత్ ఎన్నటికీ బయటి శక్తుల ఒత్తిళ్లకు తలొగ్గదని, అలాంటి అవమానాన్ని ఎప్పటికీ సహించదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో అమెరికా వెనక్కి తగ్గకపోతే ఆ దేశ ఆర్థిక వ్యవస్థకే భారీ నష్టం తప్పదని గట్టిగా హెచ్చరించారు. మిగతా..2లో




## సామాజిక కోణంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర కమిటీ

- త్వరలోనే రాష్ట్ర వ్యాప్త పర్యటనలు..
- ఆ తర్వాత మూడో విడత కమిటీ ప్రకటన
- తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని ఎస్టీ నేతకు
- 80 శాతానికిపైగా పదవులను బడుగు బలహీన వర్గాలకు
- జిల్లా పర్యటనల్లో మేధావులు, కవులు, కళాకారులు, వివిధ రంగాల నిపుణులతో సమావేశం




## రెండ్రోజుల్లో రూ. 419 కోట్ల అమ్మకాలు తెలంగాణలో మద్యం అమ్మకాల రికార్డు..

- దసరా పండుగ వేళ రికార్డు స్థాయిలో మద్యం విక్రయాలు
- సెప్టెంబర్ 30న ఒక్కరోజే రూ. 333 కోట్ల మద్యం కొనుగోళ్లు
- గాంధీ జయంతి డ్రై డే కారణంగా ముందురోజే పోటెత్తిన జనం
- వివరాలు వెల్లడించిన తెలంగాణ ఎక్సైజ్ శాఖ

## మధ్యప్రదేశ్‌లో ప్రాణాలు తీస్తున్న దగ్గుమందు.. 9కి పెరిగిన మృతుల సంఖ్య

కలుషిత సిరప్ వల్లే కిడ్నీలు విఫలమయ్యాయని అనుమానం



- 'కోల్డ్‌రెఫ్', 'నెక్స్‌ట్రో' సిరప్‌లు వాడినట్లు గుర్తింపు
- దగ్గు మందుల పంపిణీపై రాష్ట్రవ్యాప్తంగా నిషేధం

## సర్‌క్రీక్‌పై పాక్‌కు రాజ్‌నాథ్‌సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్



- భారతదేశం 'చరిత్రను, భూగోళాన్ని మార్చేలా' నిర్ణయాత్మక సమాధానం ఇస్తుంది
- 'భారతదేశం పలుమార్లు చర్చల ద్వారా సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించింది
- పాకిస్థాన్ ఉద్దేశాలు స్పష్టంగా లేవు

# నెత్తురోడిన దేవరగట్టు బన్ని ఉత్సవం..

## ఇద్దరి మృతి.. వంద మందికి గాయాలు

- కర్నూలు జిల్లా దేవరగట్టు బన్నీ ఉత్సవంలో ఘోరం
- కర్రల సమరంలో ఇద్దరు భక్తుల మృత్యువాత
- వంద మందికి పైగా తీవ్ర గాయాలు, ఐదుగురి పరిస్థితి విషమం
- దేవతామూర్తుల ఊరేగింపుపై వర్గాల మధ్య చెలరేగిన హింస
- ఆదోని ఆసుపత్రికి క్షతగాత్రుల తరలింపు
- అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినా ఆగని హింస



కర్నూలు: దసరా పర్వదినం రోజు కర్నూలు జిల్లాలో ఏటా జరిగే దేవరగట్టు బన్ని ఉత్సవం నెత్తురోడింది. సంప్రదాయం పేరిట జరిగే కర్రల సమరం హింసాత్మకంగా మారి ఇద్దరు భక్తులను బలిగొంది. మిగతా..2లో

# తీరం దాటినా వీడని గండం...

## మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్

- ఒడిశాలోని గోపాల్‌పూర్ వద్ద తీరం దాటిన తీవ్ర వాయుగుండం
- ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ
- తీరం వెంబడి గంటకు 75 కి.మీ వేగంతో గాలుల హెచ్చరిక
- ఎగువ వర్షాలతో శ్రీకాకుళం నదులకు భారీగా వరద
- గొట్టా బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ



అమరావతి: తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఉత్తర కోస్తా ఆంధ్ర అప్రమత్తమైంది. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తూ, ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. మరోవైపు, ఒడిశా రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల కారణంగా శ్రీకాకుళం జిల్లాలోని మిగతా..2లో

## బ్యాంకు కస్టమర్లకు గుడ్ న్యూస్.. నేటి నుంచి అదే రోజు చెక్ క్లియరెన్స్



హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంకుల్లో రేపటి నుంచే అమలు

- కొన్ని గంటల్లోనే ఖాతాలోకి డబ్బుల జమ
- భద్రత కోసం పాజిటివ్ పే సిస్టమ్ వాడకం తప్పనిసరి
- రూ.50 వేలు దాటిన చెక్కులకు ముందుగానే వివరాలు ఇవ్వాలని వెల్లడి



## శ్రీశైలం, నాగార్జున సాగర్‌కు జలకళ... గేట్లు ఎత్తి నీటి విడుదల

- కృష్ణా నదికి భారీగా వరద.. పొంగిపొర్లుతున్న ప్రాజెక్టులు
- నిండుకుండలా మారిన శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాలు
- శ్రీశైలం ప్రాజెక్టు 10 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల
- నాగార్జున సాగర్ 22 గేట్లు ఎత్తివేత.. కొనసాగుతున్న వరద
- రెండు ప్రాజెక్టుల నుంచి లక్షల క్యూసెక్కుల నీరు కిందికి

# యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి భారత్ ఎదగాలి

## భారతదేశమే అతిపెద్ద మార్కెట్... శాసించే స్థాయికి రావాలి

- విజయవాడలో ఖాదీ సంతను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- 2047 నాటికి ఆర్థికంగా అగ్రస్థానం మనదే ధీమా
- స్వదేశీ కొనుగోళ్లు నినాదంగా కాదు, ఉద్యమంలా సాగాలని ఉద్ఘాటన
- భారతీయ ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్లుగా మారాలని ఆకాంక్ష



వివరాలు 2లో..

విజయవాడ: ప్రపంచాన్ని యాచించే దశను భారత్ దాటిందని, ఇకపై ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. స్వదేశీ ఉత్పత్తుల వినియోగం కేవలం ఒక నినాదంగా మిగిలిపోకూడదని, అదొక మహోద్యమంగా మారినప్పుడే దేశం ఆర్థికంగా అగ్రస్థానానికి చేరుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. గురువారం నాడు విజయవాడలోని ఎస్ఎస్ కన్వెన్షన్ సెంటర్‌లో 'ఆత్మనిర్భర్ భారత్ అభియాన్'లో భాగంగా నిర్వహించిన 'ఖాదీ సంత' కార్యక్రమానికి చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

## 'ధ్వని' వేగాన్ని మించిన వేగం.. భారత అమ్ములపొదిలో కొత్త అస్త్రం

'ధ్వని' పేరుతో హైపర్‌సోనిక్ క్షిపణి అభివృద్ధి చేస్తున్న భారత్



- ఈ ఏడాది చివరికల్లా పూర్తిస్థాయి పరీక్షలకు డీఆర్‌డీఓ సిద్ధం
- గంటకు 7 వేల కిలోమీటర్లకు పైగా వేగంతో ప్రయాణం
- 2000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం

# సామాజిక కోణంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర కమిటీ

హైదరాబాద్: సామాజిక కోణంలో తెలంగాణ జాగృతి రెండో విడత రాష్ట్ర కమిటీని జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్త పర్యటనలు.. ఆ తర్వాత మూడో విడత కమిటీ ప్రకటన చేయనున్నారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని ఎస్టీ నేతకు ఇచ్చారు. విజయదశమి సందర్భంగా కవిత రెండో విడత రాష్ట్ర కమిటీని ప్రకటించారు. తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎస్టీ నేత ఎల్. రూప్ సింగ్ నాయక్ ను నియమించారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యవర్గంలో 80 శాతానికిపైగా పదవులను బడుగు బలహీన వర్గాలకు కట్టబెట్టారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా కల్వకుంట్ల కవిత పర్యటించనున్నారు.. జిల్లా పర్యటనల్లో మేధావులు, కవులు, కళాకారులు, వివిధ రంగాల నిపుణులతో సమావేశం కానున్నారు. ప్రజలతో పాటు ఆయా రంగాల ప్రముఖుల సలహాలు, సూచనల మేరకు త్వరలో తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యవర్గం మూడో విడత ప్రకటన ఉంటుందని కల్వకుంట్ల కవిత తెలిపారు. జాగృతిలో కొత్త బాధ్యతలు అప్పగించిన వారు సంస్థ ఆశయాలకు అంకితమై పని చేయాలని కల్వకుంట్ల కవిత గ సూచించారు. ఈ నియామకాలు వెంటనే అమలులోకి వస్తాయని పేర్కొన్నారు.

## మధ్యప్రదేశ్‌లో ప్రాణాలు తీస్తున్న దగ్గుమందు..

# 9కి పెరిగిన మృతుల సంఖ్య

### కలుషిత సిరప్ వల్లే కిడ్నీలు విఫలమయ్యాయని అనుమానం

మధ్యప్రదేశ్: సాధారణ జ్వరం, దగ్గుకు వాడిన మందే చిన్నారుల ప్రాణాలు తీస్తుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మధ్యప్రదేశ్‌లోని ఛింద్వాడా జిల్లాలో కలుషిత దగ్గు మందుల కారణంగా కేవలం పదిహేను రోజుల వ్యవధిలో ఏకంగా తొమ్మిది మంది చిన్నారులు కిడ్నీలు విఫలమై మరణించడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఛింద్వాడా జిల్లాలో చోటుచేసుకున్న ఈ విషాద ఘటనలపై అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సాధారణ జ్వరంగా ప్రారంభమైన అనారోగ్యం, ప్రాణాంతకంగా మారడంతో ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ఇప్పటివరకు తొమ్మిది మంది చిన్నారులు మరణించినట్లు పరాసియా సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ శుభం యాదవ్ ధ్రువీకరించారు. మరణించిన చిన్నారులలో ఐదుగురు 'కోల్డ్‌రెఫ్' సిరప్, మరొకరు 'నెక్స్ట్రో' సిరప్ వాడినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. దీంతో డెక్స్ట్రోమెథోర్ఫాన్ హైడ్రోబ్రోమైడ్ ఉన్న దగ్గు మందులే ఈ మరణాలకు కారణమని అధికారులు బలంగా అనుమానిస్తున్నారు. ఈ ఘటనల నేపథ్యంలో ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా అనుమానిత దగ్గు మందుల పంపిణీని నిలిపివేసి, వాటి నమూనాలను పరీక్షల కోసం పంపింది. ఇదే తరహాలో రాజస్థాన్‌లోని సికార్ జిల్లాలో కూడా ఒక చిన్నారి మృతి చెందడంతో, జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం (ఎన్సీడీసీ) రంగంలోకి దిగింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలోని ఆసుపత్రులు, ఇతర ప్రాంతాల నుంచి నీరు, మందుల నమూనాలను సేకరించి, అంటువ్యాధుల కోణంలో కూడా పరీక్షిస్తోంది. ముందుజాగ్రత్త చర్యగా జ్వరం, జలుబు, ఫ్లూ లక్షణాలతో బాధపడుతున్న సుమారు 1,420 మంది చిన్నారులను అధికారులు నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. రెండు రోజులకు మించి అనారోగ్యంతో ఉన్న పిల్లలను సివిల్ ఆసుపత్రిలో ఆరు గంటల పాటు పరిశీలనలో ఉంచుతున్నారు. పరిస్థితి విషమిస్తే జిల్లా ఆసుపత్రికి తరలించి, కోలుకున్నాక ఆశా కార్యకర్తల పర్యవేక్షణలో ఉంచుతున్నారు. మరోవైపు, ప్రైవేటు వైద్యులు వైరల్ జ్వరాలకు చికిత్స చేయకుండా నేరుగా ప్రభుత్వ ఆసుపత్రులకు పంపాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితుల నుంచి సేకరించిన నీటి, దోమల సంబంధిత నమూనాల నివేదికలు నార్మల్‌గా రావడంతో, అనుమానాలన్నీ దగ్గు మందులవైపే మళ్లుతున్నాయి. రాజస్థాన్ ప్రభుత్వం ఇప్పటికే 19 బ్యాచ్‌ల దగ్గు సిరప్‌ల అమ్మకాలపై నిషేధం విధించింది.

## రెండ్రోజుల్లో రూ. 419 కోట్ల అమ్మకాలు

# తెలంగాణలో మద్యం అమ్మకాల రికార్డు..

హైదరాబాద్: దసరా పండుగ, గాంధీ జయంతి ఒకేరోజు రావడంతో తెలంగాణలో మద్యం అమ్మకాలు సరికొత్త రికార్డులు సృష్టించాయి. పండుగకు ముందు కేవలం రెండు రోజుల్లోనే ఏకంగా రూ. 419 కోట్ల విలువైన మద్యం అమ్ముడుపోయిందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. సాధారణ రోజులతో పోలిస్తే ఇది భారీ పెరుగుదల అని వారు తెలిపారు. ఎక్సైజ్ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, సెప్టెంబర్ 30న అత్యధికంగా రూ. 333 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. ఆ తర్వాత అక్టోబర్ 1వ తేదీన మరో రూ. 86 కోట్ల మద్యం అమ్మకాలు నమోదయ్యాయి. వాస్తవానికి సెప్టెంబర్ 26 నుంచే రాష్ట్రంలో మద్యం కొనుగోళ్లు రెట్టింపైనట్లు అధికారులు పేర్కొన్నారు. నిన్న గాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వం మద్యం దుకాణాలకు సెలవు ప్రకటించింది. అదే రోజు దసరా పండుగ కూడా ఉండటంతో, మందుబాబులు ఒకరోజు ముందుగానే పెద్ద ఎత్తున మద్యం కొనుగోలు చేశారు. ఈ కారణంగా అక్టోబర్ 1వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైన్ షాపులు, లిక్కర్ మార్ట్‌ల వద్ద విపరీతమైన రద్దీ కనిపించింది. పలుచోట్ల మద్యం కోసం జనం బారులు తీరిన దృశ్యాలు కనిపించాయి. పండుగ సీజన్‌తో పాటు డ్రై డే కూడా కలిసి రావడమే ఈ భారీ అమ్మకాలకు ప్రధాన కారణమని అధికారులు విశ్లేషిస్తున్నారు.

# బ్యాంకు కస్టమర్లకు గుడ్ న్యూస్..

ఢిల్లీ: బ్యాంకు కస్టమర్లకు ఇది శుభవార్త. చెక్కుల క్లియరెన్స్ కోసం ఇకపై రోజుల తరబడి వేచి చూడాల్సిన అవసరం లేదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తీసుకొచ్చిన కొత్త నిబంధనల ప్రకారం, రేపటి (అక్టోబర్ 4) నుంచి 'అదే రోజు చెక్ క్లియరెన్స్' విధానం అమల్లోకి రానుంది. దేశంలోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంకులైన హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ సహా పలు బ్యాంకులు ఈ కొత్త విధానాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించాయి. ఈ నూతన విధానం వల్ల, కస్టమర్లు తమ ఖాతాలో జమ చేసిన చెక్కులు కేవలం కొన్ని గంటల్లోనే క్లియర్ అవుతాయి. చెల్లింపుల ప్రక్రియను మరింత వేగంగా, సురక్షితంగా మార్చేందుకు ఆర్‌బీఐ ఈ మార్పులు తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో, చెక్కులు బౌన్స్ కాకుండా ఉండేందుకు ఖాతాదారులు తమ అకౌంట్లలో సరిపడా నగదు నిల్వలు ఉంచుకోవాలని బ్యాంకులు సూచిస్తున్నాయి. అలాగే చెక్కులపై వివరాలను తప్పులు లేకుండా స్పష్టంగా నింపాలని కోరుతున్నాయి. చెక్కుల భద్రతను పెంచేందుకు 'పాజిటివ్ పే సిస్టమ్'ను తప్పనిసరిగా ఉపయోగించాలని బ్యాంకులు స్పష్టం చేశాయి. దీని ప్రకారం, రూ.50,000 కంటే ఎక్కువ విలువైన చెక్కులను బ్యాంకులో జమ చేయడానికి కనీసం 24 గంటల ముందు ఖాతాదారులు కొన్ని కీలక వివరాలను బ్యాంకుకు అందించాలి. అకౌంట్ నంబర్, చెక్ నంబర్, తేదీ, చెక్ మొత్తం, లబ్ధిదారుడి పేరు వంటి వివరాలను బ్యాంకుకు తెలియజేయాలి. ఈ వివరాలను రీజనల్ ఆఫీసులకు కేటాయించిన ఈ-మెయిల్ ఐడీలకు పంపించాల్సి ఉంటుంది. బ్యాంకులో చెక్కును సమర్పించినప్పుడు, ముందుగా అందించిన వివరాలతో సరిపోల్చి చూస్తారు. అన్నీ సక్రమంగా ఉంటేనే చెక్కును క్లియర్ చేస్తారు. వివరాలు సరిపోలకపోతే ఆ చెక్కును తిరస్కరిస్తారు. రూ.5 లక్షలు దాటిన చెక్కులకు పాజిటివ్ పే విధానం తప్పనిసరి అని ఆర్‌బీఐ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం చెక్కుల క్లియరెన్స్ కోసం బ్యాంకులు చెక్ ట్రంకేషన్ సిస్టమ్ (సీటీఎస్)ను వాడుతున్నాయి. దీనివల్ల ఏటీఎం లేదా డ్రాప్ బాక్సుల్లో వేసిన చెక్కులు క్లియర్ కావడానికి కనీసం రెండు రోజులు పడుతోంది. కొత్త విధానంతో ఈ జాప్యం పూర్తిగా తొలగిపోనుంది.

## శ్రీశైలం, నాగార్జున సాగర్‌కు జలకళ... గేట్లు ఎత్తి నీటి విడుదల

శ్రీశైలం: కృష్ణా నదికి వరద ప్రవాహం పోటెత్తడంతో తెలుగు రాష్ట్రాల్లోని కీలక ప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాలు నిండుకుండలా మారాయి. ఎగువ నుంచి వస్తున్న భారీ వరద కారణంగా రెండు ప్రాజెక్టుల గేట్లను అధికారులు ఎత్తివేసి, లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో కృష్ణా నది పరీవాహక ప్రాంతాలు జలకళను సంతరించుకున్నాయి. వివరాల్లోకి వెళితే... జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వస్తున్న వరదతో శ్రీశైలం జలాశయం దాదాపు పూర్తిస్థాయిలో నిండిపోయింది. ప్రాజెక్టులోకి 3,95,563 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా, 10 స్పిల్ వే గేట్లను ఎత్తి 2,75,700 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా, ప్రస్తుతం నీటిమట్టం 209.15 టీఎంసీలకు చేరుకుంది. మొత్తం ఔట్ ఫ్లో 3,46,374 క్యూసెక్కులుగా నమోదైంది. మరోవైపు, శ్రీశైలం నుంచి వస్తున్న నీటికి తోడు ఎగువ నుంచి వస్తున్న ప్రవాహంతో నల్లగొండ జిల్లాలోని నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు కూడా వరద కొనసాగుతోంది. సాగర్‌లోకి 2.94 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండటంతో అధికారులు ఏకంగా 22 క్రస్ట్ గేట్లను ఎత్తి 1.7 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టు మొత్తం ఔట్ ఫ్లో 2.22 లక్షల క్యూసెక్కులుగా ఉంది. నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 302.91 టీఎంసీల నీరు నిల్వ ఉంది. రెండు ప్రధాన ప్రాజెక్టుల గేట్లు ఏకకాలంలో తెరవడంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది.

## 'ధ్వని' వేగాన్ని మించిన వేగం..

# భారత అమ్ములపొదిలో కొత్త అస్త్రం

ఢిల్లీ: భారత రక్షణ రంగంలో మరో సంచలనం రాబోతోంది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన బ్రహ్మోస్ క్షిపణిని మించిపోయే అత్యంత శక్తిమంతమైన ఆయుధాన్ని భారత్ సిద్ధం చేస్తోంది. 'ధ్వని' అనే పేరుతో దేశీయంగా అభివృద్ధి చేస్తున్న ఈ హైపర్‌సోనిక్ గ్లైడ్ వెహికల్ పరీక్షలను ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేసేందుకు రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) వేగంగా అడుగులు వేస్తోంది. 'ధ్వని' క్షిపణి ధ్వని వేగం కన్నా ఐదారు రెట్లు అధిక వేగంతో ప్రయాణిస్తుంది. దీని వేగం గంటకు సుమారు 7 వేల కిలోమీటర్లకు పైగా ఉంటుందని అంచనా. ఈ అసాధారణ వేగం 1500 నుంచి 2000 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను కూడా ఇది అత్యంత కచ్చితత్వంతో ఛేదించగలదు. నిమిషాల వ్యవధిలోనే శత్రు స్థావరాలను ధ్వంసం చేసే సత్తా ఈ కొత్త అస్త్రానికి ఉంది. ఈ క్షిపణి ప్రత్యేకత కేవలం దాని వేగమే కాదు, ప్రయాణ మార్గంలో దిశను మార్చుకోగల సామర్థ్యం కూడా వుంది. ఈ కారణంగా శత్రు దేశాల గగనతల రక్షణ వ్యవస్థలు దీనిని గుర్తించి, అడ్డుకోవడం దాదాపు అసాధ్యమని నిపుణులు చెబుతున్నారు. సాధారణ క్రూయిజ్ క్షిపణుల్లా కాకుండా, దీనిని ముందుగా ఒక రాకెట్ బూస్టర్ సాయంతో అత్యంత ఎత్తుకు పంపిస్తారు. అక్కడ బూస్టర్ నుంచి విడిపోయిన 'ధ్వని' గ్లైడ్ వెహికల్, సెమీ-బాలిస్టిక్ మార్గంలో హైపర్‌సోనిక్ వేగంతో లక్ష్యం వైపు దూసుకెళ్తుంది. ఇది రాడార్ల కంట పడకుండా ఉండేందుకు దోహదపడుతుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎయిర్‌ఫ్రేమ్ ఏరోడైనమిక్స్, అధిక ఉష్ణోగ్రతలను తట్టుకునే థర్మల్ మేనేజ్‌మెంట్, స్క్రామ్‌జెట్ ఇంజిన్ పనితీరు వంటి కీలకమైన ప్రాథమిక పరీక్షలను డీఆర్‌డీఓ ఇప్పటికే విజయవంతంగా పూర్తి చేసింది. ఈ నేపథ్యంలోనే పూర్తిస్థాయి పరీక్షలకు సన్నద్ధమవుతోంది. ఈ ప్రయోగం విజయవంతమైతే, హైపర్‌సోనిక్ టెక్నాలజీ కలిగిన అమెరికా, రష్యా, చైనా వంటి అగ్రరాజ్యాల సరసన భారత్ కూడా సగర్వంగా నిలుస్తుంది.

## ఇండియా జోలికొస్తే

# మీకే నష్టం..

మొదటి పేజి తరువాయి

భారీ నష్టం తప్పదని గట్టిగా హెచ్చరించారు. రష్యాలోని సోచి నగరంలో జరిగిన వాల్డాయ్ అంతర్జాతీయ చర్చా వేదికలో పుతిన్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశానికి భారత్ సహా 140 దేశాల నుంచి భద్రతా, భౌగోళిక రాజకీయ నిపుణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ "భారత్‌తో మాకు ఎలాంటి సమస్యలు లేవు, ఎటువంటి ఉద్రిక్తతలు తలెత్తలేదు. ప్రధాని నరేంద్ర మోదీ నా స్నేహితుడు. ఆయన నాయకత్వంలో భారత్ ఎవరి ఒత్తిళ్లకూ లొంగదు. అమెరికా మాట విని రష్యా నుంచి ఇంధనం కొనడం ఆపేస్తే భారత్ దాదాపు 9 నుంచి 10 బిలియన్ డాలర్ల వరకు నష్టపోవాల్సి వస్తుంది" అని వివరించారు. అమెరికా చర్యలు ఆ దేశానికే నష్టం కలిగిస్తాయని పుతిన్ హెచ్చరించారు. రష్యా వాణిజ్య భాగస్వాములపై అధిక సుంకాలు విధిస్తే, ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు పెరిగిపోతాయని అన్నారు. ఇది అమెరికా ఫెడరల్ రిజర్వ్‌పై ఒత్తిడి పెంచి, వడ్డీ రేట్లను అధికంగా ఉంచేలా చేస్తుందని, తద్వారా అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగిస్తుందని విశ్లేషించారు.

వాణిజ్య లోటుపై హామీ

భారత్ భారీగా ముడి చమురును దిగుమతి చేసుకోవడం వల్ల ఏర్పడిన వాణిజ్య అసమతుల్యతను సరిచేసేందుకు చర్యలు తీసుకుంటామని పుతిన్ హామీ ఇచ్చారు. "భారత్ నుంచి వ్యవసాయ ఉత్పత్తులు, ఔషధాలను అధికంగా కొనుగోలు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నాం" అని ఆయన తెలిపారు. డిసెంబర్ నెలలో జరగనున్న తన భారత పర్యటన కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు పుతిన్ పేర్కొన్నారు.

అమెరికా ద్వంద్వ నీతిపై విమర్శ

ఇదే సమయంలో అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ నీతిని పుతిన్ ఎండగట్టారు. "అణు విద్యుత్ కోసం అమెరికాకు పెద్ద మొత్తంలో ఇంధనం అవసరం. వారికి యురేనియం సరఫరా చేస్తున్న దేశాల్లో రష్యా రెండో స్థానంలో ఉంది. ఓ వైపు మా నుంచి యురేనియం కొనుగోలు చేస్తూ, మరోవైపు ఇంధన వాణిజ్యం విషయంలో భారత్‌పై ఒత్తిడి తేవడం అమెరికా ద్వంద్వ వైఖరికి నిదర్శనం" అని ఆయన విమర్శించారు.

## తీరం దాటినా

# వీడని గండం...

ఒడిశా రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల కారణంగా శ్రీకాకుళం జిల్లాలోని ప్రధాన నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం, తీవ్ర వాయుగుండం ఒడిశాలోని గోపాల్‌పూర్ సమీపంలో తీరాన్ని దాటింది. ఇది క్రమంగా వాయవ్య దిశగా పయనిస్తూ బలహీనపడుతున్నప్పటికీ, దీని ప్రభావం ఇంకా కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు. రానున్న గంటల్లో తీరం వెంబడి గంటకు 55 నుంచి 75 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. ఒడిశాలో కురుస్తున్న కుండపోత వర్షాల వల్ల శ్రీకాకుళం జిల్లాలో వరద పరిస్థితి తీవ్రంగా మారుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వస్తున్న వరద నీరు వంశధార, నాగావళి, బాహుదా, మహేంద్ర తనయ వంటి నదుల్లోకి చేరుతోంది. దీంతో వంశధార నదిపై ఉన్న హిరమండలం గొట్టా బ్యారేజీ వద్ద అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసి, నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అదేవిధంగా, నారాయణపురం ఆనకట్ట వద్ద కూడా నాగావళి నదిలో నీటి ప్రవాహం అంతకంతకూ పెరుగుతోందని అధికారులు తెలిపారు.

# నెత్తురోడిన దేవరగట్టు బన్ని ఉత్సవం..

### ఇద్దరి మృతి.. వంద మందికి గాయాలు



కర్నూలు: దసరా పర్వదినం రోజు కర్నూలు జిల్లాలో ఏటా జరిగే దేవరగట్టు బన్ని ఉత్సవం నెత్తురోడింది. సంప్రదాయం పేరిట జరిగే కర్రల సమరం హింసాత్మకంగా మారి ఇద్దరు భక్తులను బలిగొంది. ఈ ఘర్షణలో మరో వంద మందికి పైగా తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ ఘటనతో దేవరగట్టులో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

వివరాల్లోకి వెళితే... హొళగుంద మండలం దేవరగట్టులో దసరా సందర్భంగా గురువారం అర్ధరాత్రి మాళ మల్లేశ్వరస్వామి కల్యాణం వైభవంగా జరిగింది. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తుల ఊరేగింపు ప్రారంభమైంది. ఈ క్రమంలో దేవతామూర్తులను దక్కించుకునేందుకు రెండు వర్గాల భక్తులు కర్రలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఏటా జరిగే ఈ కర్రల సమరం ఈసారి శ్రుతిమించి హింసకు దారితీసింది. ఈ భీకర పోరులో ఇద్దరు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ విక్రాంత పాటిల్, సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఇతర ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీగా పోలీసులను మోహరించారు.

ఏళ్ల తరబడి కొనసాగుతున్న ఆచారం

దేవరగట్టులో మాళ మల్లేశ్వరస్వామిని దక్కించుకోవడానికి నెరణికి, నెరణికితండా, కొత్తపేట గ్రామాల భక్తులు ఒక వర్గంగా, అరికెర, సుళువాయి, ఎల్లార్తి సహా ఏడు గ్రామాల భక్తులు మరో వర్గంగా విడిపోయి కర్రలతో తలపడతారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. అయితే, ఏటా ఈ ఉత్సవంలో వందల మంది గాయపడుతున్నా, ఈ ఆచారం మాత్రం ఆగడం లేదు. అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా, భక్తులకు అవగాహన కల్పిస్తున్నా హింస మాత్రం ఎప్పటికప్పుడు పునరావృతమవుతూనే ఉంది.

# సర్‌క్రీక్‌పై పాక్‌కు రాజ్‌నాథ్‌సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్

గుజరాత్: సర్‌క్రీక్ ప్రాంతంలో పాకిస్థాన్ ఏవైనా సాహసాలకు పాల్పడితే భారతదేశం 'చరిత్రను, భూగోళాన్ని మార్చేలా' నిర్ణయాత్మక సమాధానం ఇస్తుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గురువారం హెచ్చరించారు. ఈ సందర్భంగా గుజరాత్‌లోని భుజ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ .. 'భారతదేశం పలుమార్లు చర్చల ద్వారా సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించింది. కానీ పాకిస్థాన్ ఉద్దేశాలు స్పష్టంగా లేవు. ఇటీవల సర్‌క్రీక్ వద్ద ఆ దేశం సైనిక సదుపాయాలు విస్తరించడం దాని అసలు ఉద్దేశాలను బహిర్గతం చేస్తోంది. 1965 యుద్ధంలో భారత సైన్యం లాహోర్ వరకు చేరగలదని నిరూపించింది. ఇప్పుడు, 2025లో, పాకిస్థాన్ గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే - కరాచీకి వెళ్లే ఒక మార్గం సర్‌క్రీక్ గుండా కూడా ఉంది' అని వ్యాఖ్యానించారు.

# 'కేంద్ర ప్రభుత్వ ఇమేజ్ పెంచే ప్రయత్నం చేయాలి'

మొదటి పేజి తరువాయి

కేంద్ర పాలసీలకు అనుగుణంగా కోర్టలల మనం వాదిస్తామనేది కీలకం రానున్న మూడేళ్లు కీలకం. అందుకు ప్రత్యేకమైన శిక్షణ తరగతులు నిర్వహించాలి. కేంద్ర ప్రభుత్వ స్టాండ్ బలంగా వినిపించేందుకు ఎఫర్ట్ పెట్టాలి. తెలంగాణ లో అధికారంలో బీజేపీ రావాలి అంటే అందరం కలసి కట్టుగా పని చేయాలి. అర్జున్ రామ్ మేఘవల్ ఐఏఎస్‌గా ఉన్నప్పటికీ రాజీనామా చేసి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారు. ప్రతి శాఖ అనేక రిఫార్మ్స్ తీసుకువస్తుంది. కొత్త సమస్యలు వచ్చే అవకాశం ఉంది. వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలి.బ్రిటిష్ చట్టాలు ఇప్పటికి అమలు అవుతున్నాయి. వర్తమాన ప్రజల ఆలోచనలకు అనుగుణంగా చట్టాలు తేవాలని మోదీ ఆలోచన' అని పేర్కొన్నారు.

## భారత ప్రజాస్వామ్యంపై దాడి..

### దేశ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారు: రాహుల్‌పై భగ్గుమన్న బీజేపీ

ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటన మరోసారి రాజకీయ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. కొలంబియాలో ఆయన చేసిన వ్యాఖ్యలు భారత ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని, దేశ ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నమని బీజేపీ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. అధికారం చేజిక్కించుకోలేకపోతున్నామన్న నైరాశ్యంతోనే రాహుల్ దేశానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తింది. కొలంబియా పర్యటనలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ... "బ్రిటిషర్లు దేశభక్తుల ప్రాణాలు తీసినా, భారత స్వాతంత్ర్య సమరయోధులు హింసాత్మకంగా స్పందించలేదు" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యను బీజేపీ తీవ్రంగా తప్పుపట్టింది. ఇలాంటి మాటలతో మంగళ్ పాండే, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి విప్లవ వీరుల త్యాగాలను రాహుల్ అవమానించారని కమలం నేతలు మండిపడ్డారు. దేశం కోసం ప్రాణాలర్పించిన యోధులను కించపరచడం సరికాదని హితవు పలికారు. బీజేపీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ ఈ విషయంపై ఘాటుగా స్పందించారు. "భారత్‌లో సంపూర్ణ ప్రజాస్వామ్యం ఉంది. అందుకే మీరు దేశమంతా తిరుగుతూ ప్రధాని మోదీపై తప్పుడు ఆరోపణలు చేయగలుగుతున్నారు. కానీ విదేశాలకు వెళ్లి ప్రజాస్వామ్యం లేదనడం సిగ్గుచేటు. దేశాన్ని అవమానిస్తే, ఇప్పుడున్న సీట్లు కూడా ప్రజలు గెలిపించరనే విషయాన్ని రాహుల్ గుర్తుంచుకోవాలి" అని ఆయన అన్నారు. రాహుల్ గాంధీకి అధికారం కావాలని, ఓట్లు రావడం లేదనే అక్కసుతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.

# తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు.. సుప్రీంకోర్టులో పిటిషన్

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ వంగ గోపాల్ రెడ్డి అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ నెల 6న ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టనుంది. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని, ఇది సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధమంటూ తన పిటిషన్‌లో పేర్కొన్నారు.మరోవైపు, బీసీ రిజర్వేషన్లకు సంబంధించి మాధవరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఈ నెల 8న తిరిగి విచారణ జరపనుంది. ఎన్నికల కోసం షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో రిజర్వేషన్ల అంశం హైకోర్టు, సుప్రీంకోర్టుకు చేరడం గమనార్హం.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించనున్నట్లు ఈసీ ప్రకటించింది.

## నీరవ్ మోదీని భారత్‌కు అప్పగించేందుకు గ్రీన్ సిగ్నల్

పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. నీరవ్ మోదీని భారత్‌కు అప్పగించేందుకు యూకే సిద్ధమైంది. ప్రస్తుతం బ్రిటన్ జైల్లో ఉన్న నీరవ్ మోదీని.. వచ్చే నెల 23వ తేదీన భారత్‌కు అప్పగించే అవకాశం ఉంది. ముంబై ఆర్థర్ రోడ్ జైల్లో నీరవ్ మోదీని ఉంచే అవకాశం ఉంది. గుజరాత్‌కు చెందిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ(54) పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణంలో ప్రధాన నిందితుడిగా అభియోగాలు ఎదుర్కొంటున్నారు. దాదాపు ?14,000 కోట్ల మోసానికి పాల్పడి 2018లో దేశం విడిచి వెళ్లిపోయారు. ప్రస్తుతం ఆయన లండన్(యూకే)లో ఉన్నట్లు సమాచారం. దీంతో ఆయన అప్పగింత కోసం భారత్ అభ్యర్థించగా.. ఆ కేసు అక్కడి కోర్టులో విచారణ జరుగుతోంది. అయితే తాజాగా నీరవ్ మోదీని భారత్‌కు అప్పగించేందుకు గ్రీన్ సిగ్నల్ లభించినట్లు సమాచారం. నీరవ్ మోదీకి భారత్‌లో అన్ని వసతులు కల్పిస్తామని, అత్యంత కట్టుదిట్టమైన ముంబై ఆర్థర్ రోడ్ జైల్లో ఉంచుతామని భారత్ హామీ ఇవ్వడంతో బ్రిటన్ కోర్టు అందుకు అంగీకరించింది. దాంతో నీరవ్ మోదీని భారత్‌కు రప్పించాలని ప్రయత్నానికి మార్గం సుగుమం అయ్యింది. కాగా, ఈ ఏడాది జూలై నెలలో నీరవ్ మోదీ సోదరుడు నేహల్ మోదీని అమెరికాలో అరెస్టు చేశారు. అతడిని అప్పగించాలన్న భారత దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీలు అభ్యర్థించాయి. భారత ప్రభుత్వ అభ్యర్థన మేరకు ఇంటర్‌పోల్ రెడ్ కార్నర్ నోటీసు ఆధారంగా అమెరికా అధికారులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణం కేసులో కీలక పాత్ర పోషించినట్లు నేహల్‌పై ఆరోపణలు ఉన్నాయి మనీ లాండరింగ్ మరియు నేరపూరిత కుట్ర కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్నారు.

# యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి భారత్ ఎదగాలి

### స్వదేశీ స్ఫూర్తితో ఖాదీ సంత

ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి తొలుత జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించారు. చేతివృత్తుల కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులు, ఆర్గానిక్ వస్తువులను ఆసక్తిగా పరిశీలించారు. స్వాతంత్ర్య పోరాట ఘట్టాలను గుర్తుచేసే ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఆర్‌ఎస్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన స్టాల్‌ను కూడా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో ఉన్న రాట్నంపై నూలు వడికి గాంధీజీని స్మరించుకున్నారు. విజయదశమి పర్వదినాన ప్రారంభించిన ఈ స్వదేశీ సంత కార్యక్రమం గొప్ప విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ స్వదేశీ సంత భవిష్యత్తులో గ్లోబల్ సంతగా ఎదగాలని ఆకాంక్షించారు.

స్వదేశీ నినాదం కాదు.. ఉద్యమం కావాలి

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "భారతదేశానికి ఉన్న అతిపెద్ద బలం, సంపద మన జనాభాయే. ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్ మన దేశమే. 'బీ ఇండియన్, బై ఇండియన్' (భారతీయుడిగా ఉండు, భారతీయ వస్తువులనే కొనుగోలు చేయి) అనే నినాదం ప్రతి ఒక్కరిలో రావాలి. మన ఉత్పత్తులను మనమే వినియోగించుకుంటే, డిమాండ్ పెరిగి ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది" అని అన్నారు.

స్వాతంత్ర్య పోరాట సమయంలో గాంధీజీ విదేశీ వస్త్రాలను తగలబెట్టమని ఇచ్చిన పిలుపు ఉద్యమానికి ఎలా ఊపిరి పోసిందో గుర్తుచేశారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, గ్రామ స్వరాజ్య మార్గాలతో పాటు స్వదేశీ నినాదాన్ని కూడా నేడు ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. లాల్ బహదూర్ శాస్త్రి ఇచ్చిన 'జై జవాన్, జై కిసాన్' నినాదంలాగే, స్వదేశీ ఉద్యమాన్ని మళ్లీ పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు.

2047 నాటికి ఆర్థిక అగ్రస్థానం లక్ష్యం



భారతదేశం నేడు అత్యంత పటిష్టమైన స్థితిలో ఉందని చంద్రబాబు అన్నారు. "ఒకప్పుడు చిన్న శాటిలైట్ ప్రయోగానికి కూడా ఇతర దేశాలపై ఆధారపడేవాళ్లం. కానీ ఇప్పుడు ప్రైవేటు వ్యక్తులు కూడా ఉపగ్రహాలు తయారు చేసి ప్రయోగించే స్థాయికి చేరుకున్నాం. కోవిడ్ మహమ్మారి సమయంలో మన దేశంలో తయారైన వ్యాక్సిన్లే ప్రపంచ దేశాల ప్రజల ప్రాణాలను కాపాడాయి. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. 2038 నాటికి ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి అగ్రస్థానంలో నిలుస్తాం. ఇదే మనం భరతమాతకు ఇచ్చే నిజమైన నివాళి" అని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీఎస్టీ 2.0 వంటి సంస్కరణలు ప్రజల కొనుగోలు శక్తిని పెంచుతున్నాయని, వాటి ఫలాలు అందరికీ సమానంగా అందుతున్నాయని వివరించారు.

స్థానిక ఉత్పత్తులకు ప్రపంచ ఖ్యాతి

ఆంధ్రప్రదేశ్‌లోని స్థానిక ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా బ్రాండింగ్ తీసుకురావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. "కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, చేనేత వస్త్రాలు, కొబ్బరి ఉత్పత్తులు వంటి ఎన్నో నాణ్యమైన వస్తువులు మన రాష్ట్రంలో తయారవుతున్నాయి. వీటిని మనమే ప్రోత్సహించాలి. గతంలో మేం ప్రమోట్ చేసిన అరకు కాఫీ నేడు అంతర్జాతీయంగా గొప్ప బ్రాండ్‌గా మారింది. అదే విధంగా మిగతా ఉత్పత్తులకు కూడా గుర్తింపు తీసుకురావాలి" అని తెలిపారు. ఏటికొప్పాక, కొండపల్లి కళలతో పాటు చేనేత పరిశ్రమను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్' విధానాన్ని తీసుకొచ్చి యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

సంస్కరణలతోనే సర్వతోముఖాభివృద్ధి

తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలను, ఆ తర్వాత వాజ్‌పేయి వాటికి ఇచ్చిన ప్రోత్సాహాన్ని చంద్రబాబు గుర్తుచేశారు. సంస్కరణలను అందిపుచ్చుకోవడం ద్వారానే దేశం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందన్నారు. విజయదశమి రోజున దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడతామని ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకోవాలని పిలుపునిచ్చారు. అంతకుముందు, చేనేత కళాకారులు అగ్గిపెట్టెలో పట్టేలా నేసిన పట్టుచీరను ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధుకు చంద్రబాబు బహూకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

అఖండ భూమి

ఆదివారం 05-10-2025

# స్వర్ణాంధ్ర- స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో కావూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం






**చెరుకుపల్లి అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని కావూరు గ్రామంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహించిన కావూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది ఈ మేరకు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు శుక్రవారం మండల అధికారులు పాఠశాలను సందర్శించారు హెచ్ఎం సిహెచ్ వనజాక్షిని ఉపాధ్యాయులను అభినందించారు స్థలదాత తుమ్మల సుబ్బారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రతపై యాప్ ద్వారా చిత్రాలు సేకరించారు ఆ చిత్రాల ఆధారంగా బృందాలు రెండు దపాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందించారు దీని ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 15 పాఠశాలలు రాష్ట్రస్థాయిలో ఉత్తమంగా నిలిచాయి ఉపాధ్యాయులు తీసుకున్న నిర్ణయాల వల్లే 2011- 12 లో ఏర్పడిన పరిస్థితుల వల్ల ఉపాధ్యాయులు తీసుకున్న నిర్ణయాలు నేడు సాధించిన ఈ ఘనతకు పునాదులు పాఠశాలలో పచ్చదనానికి పెద్దపీట వేయడం ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయటం ద్వారా బడిలో ఆహ్లాద వాతావరణం నెలకొంది అంతటితో ఆగకుండా పాఠశాలల్లో ఎక్కడ చెత్తాచెదారం లేకుండా చేశారు ఎప్పటి కప్పుడు వాటిని సేకరించి బడి వెనుక పెద్ద గుంతలో వేసి వర్మ కంపోస్టు ఎరువు తయారు చేసేవారు విద్యార్థులు నిత్యం మొక్కలకు నీరు పోయడం ఒక అలవాటుగా చేసుకున్నారు ఏ తరగతి ముందు చూసుకున్న పచ్చని చెట్లు వాటి కింద గడ్డితో ఆహ్లాదకరంగా ఉంటుంది చెట్ల నీడ కింద విద్యార్థులు సేద తీరుతూ ఉంటారు సాయంత్రం వేళ వారికి ఇక్కడే తరగతులు నిర్వహిస్తారు తరగతులు జరిగే సమయంలో బడి ఎంతో శుభ్రంగా ఉంటుందో సెలవు రోజుల్లో కూడా అలాగే ఉండటం విశేషం గత తెదేపా హయాంలో 2015 -16 విద్యా సంవత్సరంలో పచ్చదనం- పరిశుభ్రత లో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది అలా వరుసగా మూడేళ్లు నిలిచింది అలాగే మా బడిలో తరగతులు జరిగేటప్పుడు ఎలా ఉంటుందో సెలవుల్లోనూ అలాగే ఉంటుంది బడిన శుభ్రంగా ఉంచడంలో తోటి ఉపాధ్యాయులు విద్యార్థులు తోపాటు ఆయా లక్ష్మీ కృషి కూడా ఉంది అలాగే మా పాఠశాలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు రావడం వెనుక ఉన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసిన కావూరు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ వనజాక్షి

# త్రిపురంతకం పట్టణంలో పలు విధుల్లో అంతర్గత రోడ్లు అద్వానం

**దశాబ్దాల నుండి అభివృద్ధికి నోచుకోని రోడ్లు**

**ఎన్ని ప్రభుత్వాలు మారినా పట్టించుకునే నాధుడు కరువు**

**కొన్ని విధుల్లో ఎస్సిలు నివాసం ఉంటున్నారని వివక్ష చూపుతున్న అధికారులు**

**కూటమి ప్రభుత్వంలోనైనా రోడ్ల సమస్య తీర్చాలని కోరుతున్న ప్రజలు**

**త్రిపురాంతకం అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** సాక్ష్యత్తు అది ఒక మండల కేంద్రం నిత్యం అధికారులు ఉండి ప్రజా సమస్యలపై పని చేస్తుంటారు.అయితే అక్కడ పలు కాలనీలలో ఎక్కువగా ఎస్సి,ఎస్టీ,బీసీలు నివాసం ఉండే అంతర్గత రోడ్ల దుస్థితి అద్వాన్నంగా ఉంది.చిన్నపాటి వర్షానికి వీధులన్నీ బురదామయంగా మారుతున్నాయి.ఎన్ని సార్లు ప్రజాప్రతినిధులకు,అధికారులకు విన్నవించినా పట్టించుకొని,తమ సమస్యలను తీర్చే నాధుడే కరువయ్యాడని అక్కడ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.నాలుగు దశాబ్దాలుగా ఎన్ని ప్రభుత్వాలు మారిన ఆ సమయానికి ఏదో తూతుమంత్రంగా తట్టెడు మట్టి పోసి బిల్లులు మార్చుకుంటున్నారే తప్ప శాశ్విత రోడ్లు నిర్మించిన పాపాన పోలేదని విమర్శించారు.ఆ కాలనిలల్లో ఎక్కువగా దళితులు నివాసం ఉంటున్నారనే ప్రజాప్రతినిధులు,అధికారులు వివక్ష చూపుతున్నారని ఆరోపించారు.తమకు నచ్చిన రోడ్లు,అగ్రకులాల రాజకీయ నాయకులు నివాసం ఉండే రోడ్లు మాత్రమే బాగుంటే సరిపోతుందా అని ప్రశ్నించారు.మండల ప్రభుత్వ,గ్రామ పంచాయితీ కార్యాలయాలకు అత్యంత సమీపంలో ఉన్న ఆంజనేయస్వామిగుడి,హెబ్రోను చర్చ్,విద్యుత్ కార్యాలయం ఎదురు వీధి,బ్రహ్మం గారి కాలనీ, కర్మేలు చర్చ్ రోడ్లు ఇవి కొన్ని ఏళ్లుగా పెండింగ్ లో ఉన్నాయి.వర్షం కురిస్తే చాలు విద్యార్థులు,వృద్ధులు,ప్రజలు నడవడానికి ఇబ్బందులు పడుతున్నామని,ఇంకా ద్విచక్ర వాహనదారులకు అయితే జారీ పడి కాళ్ళు,చేతులు ఇరిగి గాయాలపాలైన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు.మా బాధలు అధికారులకు ఏమి తెలుస్తుందని, అనుభవించే వారికి కదా తెలిసేదని మండిపడ్డారు.గ్రామ పంచాయతీ వారు పన్నులు కట్టించుకోవడమే కాని సమస్యలు పరిష్కరించటంలో పూర్తిగా విఫలమైయ్యారని దుమ్ము ఎత్తి పోస్తున్నారు. పంచాయతి పారిశుధ్య కార్మీకులు చెత్త వాహనాలు కూడా ఆ కాలనీ వైపు




రాకపోవడంతో చెత్త అంత రోడ్ల మీద వేయటంతో దుర్వాసన వెదజల్లుతుంది.దీనికి తోడు వర్షం కురిసిందంటే నీరు నిలిచి దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి.రోడ్లకు ఇరువైపులా పిచ్చి చెట్లు పెరిగి ఉండటంతో పగలు,రాత్రి సమయంలో పాములు నివాసాల్లోకి వస్తున్నాయని,భయం భయంగా గడుపుతున్నామని చెపుతున్నారు.తమ కాలనీల్లో సమస్యలను కూటమి ప్రభుత్వంలోనైనా ఉన్నత అధికారులు దృష్టి పెట్టి అంతర్గత రోడ్లు,ఇరువైపులా డ్రైనేజీ కాలువలు నిర్మించాలని ఆ కాలనీల ప్రజలు కోరుతున్నారు.

# త్రిబుల్ ఆర్ నిర్వాహ స్థితిల సమస్యలను పరిష్కరించాలి....

**భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలి....**

**అక్టోబర్ 6న సిపిఎం ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ కార్యాలయం ముందు జరిగే ఆందోళనకు అధిక సంఖ్యలో తరలిరావాలి.....**

**సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు....**




**భువనగిరి అక్టోబర్ 4. (అఖండభూమి న్యూస్):** రీజినల్ రింగ్ రోడ్డు (త్రిబుల్ ఆర్) లో భూములు కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని, అలైన్మెంట్ ను మార్చాలని, భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూములు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 6న హైదరాబాదులోని హెచ్ఎండిఏ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ చెప్పారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో రీజినల్ రింగ్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులతో కలిసి ఆయన సిపిఎం ప్రతినిధి బృందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 6న నిర్వహించే ఆందోళన కార్యక్రమానికి నిర్వహస్థితులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైతులతో కనీసం మాట్లాడకుండా, భూ సేకరణలో స్పష్టతనివ్వకుండా, రైతుల నుండి బలవంతంగా భూములను తీసుకోవాలని ప్రభుత్వం చేసే ప్రయత్నాలకు రైతుల నుండి తీవ్ర వ్యతిరేకత తప్పదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే బస్వాపురం ప్రాజెక్టు కాలువలకు, రోడ్లకు పెద్ద ఎత్తున రైతులు తమ భూములను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు, ఒక రింగ్ రోడ్డు నుండి ఇంకో రింగ్ రోడ్డు కు మధ్యన 45 కిలోమీటర్ల పరిధి ఉండాలన్న, ప్రతిపాదనలను ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, పెట్టుబడుదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల భూములు కాపాడడానికి ఆ లైన్ మెంట్ మార్చారని ఆరోపించారు. 100 మీటర్ల వెడల్పుతో రోడ్డును నిర్మించాలని హెచ్ఎండిఏ నోటిఫికేషన్ ఇచ్చిందని గుర్తు చేశారు. రైల్వే లైన్ నిర్మాణం కోసం మరొక 40 అడుగుల వెడల్పుతో రోడ్డును పెంచుతామని ప్రభుత్వం చెప్పడం సమంజసం కాదని అన్నారు. గతంలో ఇచ్చిన అలైన్మెంట్ తయారీ అనంతరం, మార్చి మరోసారి అలైన్మెంట్ ప్రకటించి, మూడోసారి అలైన్మెంట్ తయారు చేసి విడుదల చేశారని ఇందులో రాజకీయ నాయకుల అండదండలు, డబ్బు, పలుకుబడి ఉన్న వారి భూముల జోలికి వెళ్లకుండా ఎకరం, రెండు ఎకరాలు, మూడు ఎకరాలు కలిగిన చిన్న, సన్న కారు రైతులకు సంబంధించిన భూమునున్న ప్రాంతాన్నే రింగురోడ్డు కోసం తీసుకుంటున్నట్టుగా పెద్ద ఎత్తున ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నాయని చెప్పారు. వెంటనే 2013 చట్టం ప్రకారం గ్రామ సభలను ఏర్పాటు చేసి, భూమికి బదులు భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత మార్కెట్ రేటుకి మూడింతలు అదనంగా చెల్లించాలనే డిమాండ్ తో అక్టోబర్ 6న నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమానికి రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్, శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ, రైతులు కొండ పెద్ద వెంకటేష్, జక్కుల మల్లేష్, కొండ రమేష్, బబ్బూరి రాజు, మాకోళ్ళ నరసింహ, రాంపల్లి చంద్రయ్య, కొండ సాగర్, తదితరులు పాల్గొన్నారు.....

# కుమ్మరి సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా పరమేశ్వర్ ఏకగ్రీవ ఎన్నిక



**ఆలేరు అక్టోబర్ 4. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని సాయిగూడెం గ్రామానికి చెందిన గంగాధరి పరమేశ్వర్ ఇటీవల భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా కుమ్మరి సంఘం అసోసియేషన్ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు కీలక బాధ్యతలు అప్పగించిన కుమ్మరి సంఘం నాయకులకు, సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సమాజ అభివృద్ధి, ఐక్యత, విద్య, ఉపాధి రంగాలలో కుమ్మరి సామాజిక వర్గానికి న్యాయం జరిగేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కుమ్మరి సమాజం అన్ని రంగాలలో అభివృద్ధి చెందడమే తన ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. కుమ్మరి సంఘం ఫలోపేతం కావడం ద్వారా యువతకు కొత్త అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజంలో సాంకేతిక, ఆర్థిక, విద్యారంగాలలో పురోగతి సాధించేందుకు అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తన ఎన్నికకు సహకరించిన కుమ్మరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేష్, జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి దరిపెల్లి ప్రవీణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా, మండల, గ్రామాల నాయకులు పరమేశ్వర్ కు అభినందనలు తెలిపారు.....

# సీతారాంపూర్ లో వరి ధాన్యాలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్...




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ దోమకొండ మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం సీజన్ లో పండించిన వరిధాన్యాన్ని కొనుగోలు చేయడానికి జిల్లా వ్యాప్తంగా 427 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని వాటిలో 194 డిఆర్డిఎ ఐకెపి ద్వారా వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వానాకాలం పంట చేతికి వచ్చినందున వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి అన్ని దాన్యం కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిని కవర్స్, వేయింగ్ మిషన్స్, తేమ కొలిచే మిషన్స్, గన్ని బ్యాగులు సమకూర్చామని అన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక వసతులు కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేసి వరి ధాన్యాన్ని రైతులు నుండి కొనుగోలు చేసి త్వరగా పేమెంట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సురేందర్, డిసిఎస్ఓ వెంకటేశ్వర్రావు, డిఎం సివిల్ సప్లై శ్రీకాంత్, స్థానిక తాసిల్దార్, ఎంపీడీవో, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వై పాలెం ఇశ్రాయేలుపేటలో తెలుగు బ్యాప్టిస్ట్ చర్చి నూతన కమిటీ ఏర్పాటు

**ప్రెసిడెంట్:చేదూరి.సురేష్**




**యర్రగొండపాలెం అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణ శనివారం రోజు తెలుగు బ్యాప్టిస్ట్ చర్చి ఇశ్రాయేలు పేట నందు నూతనముగా కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చర్చి సంఘ పెద్దలు నూతన కమిటీ లుగా ఎన్నుకున్నారు.ప్రెసిడెంట్ గా: చేదూరి,సురేష్, సెక్రెటరీ గా:సన్నేపోగు,పిలిప్ ట్రెస్సెరర్ గా:కొర్రపోలు, పెద్ద గురవయ్య,ను ఎన్నుకోబడింది అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పునరుతాన ప్రార్థన మందిరంలో దొంగతనానికి పాల్పడిన గుర్తు తెలియని వ్యక్తులు




**రెండు లక్షలు రుపాయలు నష్టం**

**యర్రగొండపాలెం అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం 01-10-2025 బుధవారం రాత్రి చర్చిలో దొంగతనం జరిగింది. వినుకొండ రోడ్ లోని ఎఫ్ సి ఐ బియ్యం గోడౌన్ ఎదురు గల మూర్తి తోట పక్కన గల పునరుతాన ప్రార్థన మందిరం లోగల దేవుని ఉపకరణాలు అయిన 2 ఆంప్లిఫైర్ 2 కీబోర్డ్స్ 2 స్టేంజర్ బాక్సులు కానుక డబ్బుల పెట్టే పగలకొట్టి డబ్బు తీసుకొని వెళ్ళారు. స్పీకర్ బాక్స్ లు ధ్వంసం చేశారు. దాదాపు రెండు లక్షల రుపాయల వస్తువులు నష్టం జరిగిందన్నారు. చర్చి పాస్టర్ తన కుమారుడు జఫ్నా నియా పోలీసులకు ఫిర్యాదు చేయగా వై పాలెం సబ్ ఇన్స్పెక్టర్ పీ.చౌడయ్య సంఘటన స్థలానికి చేరుకొని చర్చి నీ పరిశీలించారు.

# త్వరలో విద్యాశాఖ మంత్రిగా : కోమటిరెడ్డి రాజ్ గోపాల్ : !!




**మునుగోడు అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిమానులకు, శ్రేయోభిలాషులకు, ముఖ్య కార్యకర్తలకు మునుగోడు నియోజకవర్గం ప్రజలకు మరియు రాష్ట్ర ప్రజలకు శుభవార్త ఆపద అంటే నేనున్నానని చేయూతనిచ్చే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత, గౌరవ ఎమ్మెల్యే టైగర్ మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే గా" శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , త్వరలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కాబోతున్నారు.??! ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అని ఆయన అభిమానులు తెలిపారు..

# బిజెపి ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం ఏఈఓ కు వినతి



**యాదగిరిగుట్ట అక్టోబర్ 4. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ యాదగిరి లక్ష్మి నరసింహ స్వామి ఆలయ కొండపై భక్తులకు కలుగుతున్న ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేస్తూ శనివారం నాడు బిజెపి పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ ఆధ్వర్యంలో ఏఈఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన పుణ్యక్షేత్రంలో నిర్మించిన అతిపెద్ద అన్న ప్రసాద కేంద్రాన్ని ప్రారంభించకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. అన్నప్రసాద కేంద్రం ప్రారంభించకపోవడం వలన మాల ఆదరణ చేసిన భక్తులకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. ఆలయం పరిధిలోని గోశాలలో పశువుల వైద్యులు లేక అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. కాలినడకన వెళ్లే భక్తులకు విద్యుత్తు వీధిదీపాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# త్రాగునీరు కోసం రోడ్డెక్కిన కామారెడ్డి డబ్బులు బెడ్ రూమ్ కాలనీవాసులు..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని రెండో వార్డ్ రామేశ్వరపల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీ వాసులకు గత నెల రోజులుగా త్రాగు నీరు రావడం లేదని డబల్ బెడ్ రూమ్ వాసులు సిరిసిల్ల బైపాస్ వద్ద ధర్నా శనివారం నిర్వహించారు. మున్సిపల్ డిఈ , ఎఈ రావాలని డబల్ బెడ్రూం కాలనీవాసులు పెద్ద ఎత్తున మహిళలు ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న దేవునిపల్లి ఎస్సై రంజిత్ పోలీసులు అక్కడ చేరుకొని డిఈ, ఏఈలను రప్పిస్తానని చెప్పి హామీ ఇవ్వడంతో ధర్నా విరమింపజేశారు. డిఈ హనుమంతరావుకు కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిఈ హనుమంతరావు మాట్లాడుతూ. వారం రోజులలో నీటి సమస్యను పరిష్కరిస్తానని , బోరులో మోటర్ పెట్టిపించి నీటి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దామోదర్ రెడ్డి అంత్యక్రియలో పాల్గొన్న పలువురు





**తుంగతుర్తి అక్టోబర్ 4. (అఖండభూమి న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, సూర్యాపేట, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణం రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటు అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్, యాదాద్రి భువనగిరి జిల్లా, జిల్లా పరిషత్ తాజా మాజీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, పుల్లెంల వెంకట్ నారాయణ గౌడ్, రామకృష్ణారెడ్డి తదితరులు అన్నారు. శనివారం నాడు తుంగతుర్తి నియోజకవర్గం లోని దామోదర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన అంతిమ సంస్కారానికి వారు హాజరై నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ తనకంటూ ప్రత్యేక రాజకీయ ప్రస్థానాన్ని సంపాదించిన దామోదర్ రెడ్డి అన్ని రంగాలు, వర్గాలతో కలిసి ప్రజాసేవ కోసం నిర్విరామ కృషి చేసే వారిని గుర్తు చేశారు. ఆయన మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు అని అన్నారు....

# పాడే మోసిన కాంగ్రెస్ అగ్ర నాయకులు



**తుంగతుర్తి అక్టోబర్ 4. (అఖండభూమి న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి, సూర్యాపేట, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి అంత్యక్రియలు శనివారం నాడు ఆయన వ్యవసాయ క్షేత్రంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులు వి హనుమంతరావులు హాజరై దామోదర్ రెడ్డి పాడేను మోశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రం కోసం చేసిన కృషిని గుర్తు చేశారు. ఆయన మరణం తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు....

అఖండ భూమి

ఆదివారం 05-10-2025

## త్వరలో విద్యాశాఖ మంత్రిగా : కోమటిరెడ్డి రాజ్ గోపాల్ : !!



**మునుగోడు అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిమానులకు, శ్రేయోభిలాషులకు, ముఖ్య కార్యకర్తలకు మునుగోడు నియోజకవర్గం ప్రజలకు మరియు రాష్ట్ర ప్రజలకు శుభవార్త ఆపద అంటే నేనున్నానని చేయూతనిచ్చే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత, గౌరవ ఎమ్మెల్యే టైగర్ మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే గౌ" శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , త్వరలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కాబోతున్నారు.??! ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అని ఆయన అభిమానులు తెలిపారు..

## పల్లెతో దామోదర్ రెడ్డికి ప్రత్యేక అనుబంధం....



**ఆలేరు అక్టోబర్ 4.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని మంతపురి గ్రామానికి చెందిన టి పి సి సి ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ కు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, తుంగతుర్తి, సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి తో ప్రత్యేక అనుబంధం ఉందని పల్లె శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. శనివారం నాడు ఆయన అఖండ భూమి న్యూస్ ప్రకృతితో మాట్లాడుతూ 2006లో నాటి ఆలేరు శాసనసభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన లాజరత్ తరపున మంతపురి గ్రామంలో ప్రచారం చేశారని గుర్తు చేశారు. ఆయన అడుగుజాడలలోనే తాను తీసి స్థాయికి వచ్చానని చెప్పారు....

## అలాయ్ బలాయ్ 20వ వార్షికోత్సవం ద్వారా అన్ని పార్టీలను, వ్యక్తులను, సంస్థలను ఐక్యం చేసిన సదాభిప్రాయ వేదిక







**హైదరాబాద్ అక్టోబర్ 4. (అఖండభూమి న్యూస్):** ప్రజల మనిషిగా గుర్తింపు పొందిన హర్యానా మాజీ గవర్నర్, మాజీ కేంద్ర మంత్రి, మాజీ ఎంపీ బండారు దత్తాత్రేయ నేతృత్వంలో నిర్వహిస్తున్న అలాయ్ బలాయ్ అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేస్తూ, తెలంగాణ సంస్కృతిని, సాంప్రదాయాన్ని భవిష్యత్తు తరాలకు అందించేందుకు చేస్తున్న కృషిని, అలాయ్ బలాయ్ చైర్మన్ బండారు విజయలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో 20వ అలాయ్ బలాయ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ అమృతమైన సదస్సుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక వర్గ ప్రతినిధులు, సాహితీవేత్తలు, సాంస్కృతిక ప్రముఖులను ఏకతాటిపైకి తీసుకువస్తూ, మనం మనసుగా తెలంగాణ స్ఫూర్తిని ప్రతిబింబించే ఆత్మీయ బంధంగా నిలుస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. కుల మతాలకు, రాజకీయ పార్టీ భేదాలకు అతీతంగా ప్రజల మధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందించేందుకు, ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని నిర్వాహకులు చెప్పారు. గత 20 ఏళ్లుగా కొనసాగుతున్న ఆలాయ్ బలాయ్ తెలంగాణలో ఐక్యత, సాంస్కృతిక విలువల ప్రతిపాదికగా నిలుస్తుంది అని అన్నారు. ప్రతి సంవత్సరం సామాజిక సోదర భావాన్ని వేడుకగా నిలుపుతూ, ప్రజల ఐక్యతను ముందుకు తీసుకు వెళ్లడాన్ని ప్రతి ఒక్కరు హర్షించాల్సిందే....

## స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ అభ్యర్థుల విజయానికి ప్రజలు సహకరించాలి



సిపిఐ జిల్లా కార్యదర్శి దామోదర్ రెడ్డి....

**వలిగొండ సెప్టెంబర్ 4. (అఖండభూమి న్యూస్):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ అభ్యర్థులు పోటీ చేసే స్థానాలలో ప్రజలు ఆదరించి, అభిమానించి, విజయం సాధించేందుకు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ప్రజలను కోరారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్లో జరిగిన భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం, మోత్కూర్, అడ్డ గూడూర్, రామన్నపేట మండలాలకు చెందిన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నిరంతరం గ్రామాలలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించి, సమస్యలపై పూర్తిస్థాయి అవగాహన ఉన్న సిపిఐ అభ్యర్థులు విజయం సాధించడం ద్వారా గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఎండి ఇమ్రాన్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని పార్థివ దేహంపై పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన క్యామ



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 4. (అఖండభూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ గ్రామానికి చెందిన మారమోని భాస్కర్ యాదవ్ రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి క్యామ మల్లేశం శనివారం నాడు భాస్కర్ యాదవ్ నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహం పై పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భాస్కర్ యాదవ్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## లింగంపల్లి కుర్దు డైవర్షన్ రోడ్ కం బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** గత నెలలో తీవ్రమైన వర్షాలు వరదల వల్ల డామేజ్ అయిన లింగంపల్లి కుర్దు బ్రిడ్జి పునర్నిర్మాణ డైవర్షన్ రోడ్డు కం బ్రిడ్జ్ పనులకు స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ కోటి రూపాయల నిధులు మంజూరు చేసిన విషయం విదితమే. శనివారం నాడు నియోజకవర్గ పర్యటనలో భాగంగా లింగంపల్లి కుర్దు డైవర్షన్ రోడ్డు కం బ్రిడ్జి పనులను స్థానిక లింగంపేట మండల నాయకులు, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారుల తో కలిసి ఎమ్మెల్యే గారు పరిశీలించారు. ఈ డైవర్షన్ రోడ్ కం బ్రిడ్జ్ పనులలో జరుగుతున్న జాప్యం పై ఆర్ అండ్ బి శాఖ ఇంజనీర్లు, కాంట్రాక్టర్ పై ఎమ్మెల్యే గారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పనులను సత్వరమే పూర్తిచేసి ఆర్ అండ్ బి అధికారులను ఎమ్మెల్యే గారు ఆదేశించారు.

## సగర సంఘం రాష్ట్ర అధ్యక్షునికి అరుదైన గౌరవం

శేఖర్ సగరకు డాక్టరేట్ అవార్డ్ ను ప్రధానం...





**హైదరాబాద్ అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థి దశ నుంచి ఎబివిపి, ఆర్.ఎస్.ఎస్ లో నేర్చుకున్న క్రమశిక్షణ, కార్యదీక్ష, జర్నలిస్ట్ గా 25 సంవత్సరాల ప్రయాణంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా, జార్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గా, తన తల్లిదండ్రుల పేరుమీద నెలకొల్పిన బుచ్చమ్మోళ్ళ వెంకటమ్మ పరమయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గా పేద విద్యార్థులకు చేసిన సేవలు, తెలంగాణ సగర కులాన్ని జాగృతం చేయడంలో గత 11 సంవత్సరాలుగా నిర్విరామంగా చేస్తున్న సేవలను గుర్తించి అమెరిక క్యాలీఫోర్నియా గ్లోబల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అవార్డ్ ను ప్రధానం చేసింది. దేశ రాజధాని ఢిల్లీ నోయిడా మయూరి విహార్ లోని హోటల్ హాలిడే ఇన్ లో శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ హాలీవుడ్ హీరో రాహుల్ రాయ్ చేతుల మీదుగా అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర కు సగర సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లాల నాయకులు, బీసీ సంఘం నాయకులు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామ అభివృద్ధి

ప్రభుత్వ విప్ బీర్ల కృషితో నియోజకవర్గం ముందంజ....

యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సురేష్ వెల్లడి...

**ఆలేరు అక్టోబర్ 4. (అఖండభూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండే మందనపల్లి గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి సురేష్ గౌడ్ అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం నుండి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య విజయం సాధించిన నాటి నుండి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది, ముందంజలో ఉందని చెప్పారు. రాలేదు నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నికలకు ముందు ప్రకటించిన ఆరు అభయ హస్తం గ్యారెంటీ పథకాలను విజయవంతంగా అమలు అవుతున్నాయని తెలిపారు. మందనపల్లి గ్రామంలో అభయహస్తం కారు గ్యారంటీల అమలుతో పాటు ఎంతమంది రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ అయ్యిందని గుర్తు చేశారు. గ్రామంలోని 300 కుటుంబాలకు గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ అందించడంతో (దాదాపు ప్రతి కుటుంబానికి నెలకు 500 రూపాయల లోపు హాజరవుతున్నాయి). దాదాపు 50 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం అమలు అయ్యిందని వివరించారు. గ్రామంలోని 1080 కుటుంబాలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ న్యూ లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన 350 కుటుంబాలకు ఆరు కిలోల చొప్పున ఆహార భద్రత పథకం కింద సన్నబియ్యాన్ని ఉచితంగా అందించామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 20 మంది లబ్ధిదారులకు కోటి రూపాయలతో ఇండ్ల నిర్మాణం కోసం సహకరిస్తున్నది ప్రజా ప్రభుత్వం అని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఇందిరమ్మ ఇమ్రాన్ మంజూరు చేయించి, పేదింటి పేదలకు సొంతింటి కల నెరవేర్చేది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. నేటి వరకు 18 లక్షల రూపాయలతో గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణం చేశామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పథకం కింద ఆరు లక్షల రూపాయలతో అంతర్గత మురుగు కాలువలు, సిసి రోడ్ల నిర్మాణం చేపట్టి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేస్తున్న కృషిని కొనియాడారు. భవిష్యత్తులో గ్రామంలో పూర్తిగా అంతర్గత మురుగు కాలువల నిర్మాణం చేపట్టి, సమస్యలేని గ్రామంగా తీర్చిదిద్దులకు ఎమ్మెల్యే చేస్తున్న కృషిని వివరించారు. గత పది సంవత్సరాల నుండి పేదలకు రాణి నూతన ఆహార భద్రత కార్డులు ఒక్క దరఖాస్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గ్రామంలో దాదాపు 68 మంది లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డులను అందజేశామని అన్నారు. మందనపల్లి చెరువు నింపేందుకు ఎమ్మెల్యే సొంత నిధులతో కాల్వలను ప్రారంభించి, నీటిపారుదల శాఖ అధికారులతో సర్వే చేయించి, గత పరిపాలనలో నిలిచిపోయిన కాలువలను పున ప్రారంభించి, మండలంలోని మందనపల్లి, సాయి గూడెం, కొల్లూరు, టంగుటూరు, శారాజీపేట, తూర్పుగూడెం గ్రామాలలోని చెరువులను నింపి, గ్రామాలలో భూగర్భ జలాలు పెంచి, రైతుల పంట పొలాలు పారించిన ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలోని అన్ని చెరువులను నింపి, అపర బహిరదులుగా వెలుగొందుతున్న బీర్ల (నీళ్ల) ఐలయ్యగా ఆలేరు నియోజకవర్గ ప్రజల హృదయాలలో స్థానం సంపాదించారని చెప్పారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్థాపించిన బీర్ల ఫౌండేషన్ ద్వారా 2019 నాటినుండి గ్రామానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. కరోనా కష్టకాలంలో నిరుపేదలకు నిత్యవసర వస్తువులు, ఆర్థిక సహాయం, వెనకబడిన కుటుంబాలకు తోడునీడగా, అండదండగా ఉంటూ ఆర్థిక సహకారాలు అందిస్తూ, ప్రజల కష్టసుఖాలలో భాగస్వాములు అవుతున్నారని వివరించారు. మందనపల్లి గ్రామాన్ని తన సొంత గ్రామంగా దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ నిబద్ధతను చాటుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేసి, గ్రామ అభివృద్ధిలో మరింత కీలక భూమిక పోషించాలని పిలుపునిచ్చారు.....

# దుర్గామాత శుభ యాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బాల్కొండ శాసనసభ్యుడు వేముల ప్రశాంత్ రెడ్డి



**బాల్కొండ నియోజకవర్గం అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ పట్టణ కేంద్రంలో శుక్రవారం నాడు దుర్గామాత శోభాయాత్రలో పాల్గొన్న బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారి పూజలో పాల్గొని ఆశీర్వాదం తీసుకున్నారు అమ్మవారి శోభాయాత్రలో పాల్గొనడం ముఖ్య కారణం ప్రజలందరూ సుఖ శాంతితో ఉండాలని ప్రజలకు ఎలాంటి బాధ కలగకుండా దుర్గామా దీవెన భక్తుల పైన ఎప్పుడు ఉండాలని విష రోగాలు రాకుంటా చూడాలని అమ్మవారికి కోరినట్లు తెలిసింది భీంగల్ సర్వసమాజ్ సభ్యులందరూ వేముల ప్రశాంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు అమ్మవారి పూజలు ఆశీర్వాద్ పొందిన తర్వాత కాసేపు అటు ప్రజలతో కల్వతందుకి సమయం కేటాయించారు హాజరైన భక్తులు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి రాకతో సంతోషం వ్యక్తం చేశారు దుర్గామాత పూజా కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు మరియు అధ్యక్షుడు నీలం రవి ఈ పూజలో పాల్గొన్నారు అమ్మవారికి పూజలు చేసిన పండితులు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి సుఖ సంతోషంతో ఉండాలని ఆశీర్వాదం ఇచ్చారు నంది గల్లి శోభాయాత్ర ముగించుకొని అక్కడి నుండి ఎర్రోడు గల్లి దుర్గామాత శోభాయాత్రలో పాల్గొని ఆశీర్వాదం పొందారు తర్వాత అక్కడి నుంచి బయలుదేరి బొద్రగల్లి దుర్గామాత శోభాయాత్రలో పాలుపంచుకొని అమ్మవారితో పండితులతో ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది అక్కడి నుంచి బయలుదేరి శివ సాయి హాస్పిటల్ చేరుకొని కౌన్సిలర్ మూత లింబాద్రి కుటుంబానికి పరామర్శించడం జరిగింది . డాక్టర్లతో మాట్లాడి పేషెంట్ల వివరాలు తెలుసుకుని పేషెంట్లకు ధైర్యం చెబుతూ హాస్పిటల్లో ఉన్న రోగిలతో కలిసి కాసేపు అటు వాళ్లతో మాట్లాడి బయలుదేరడం జరిగింది . ఈ కార్యక్రమంలో జానకంపేట సర్పంచ్ నదు కూడా సర్పంచ్ గంగారెడ్డి పాలెం ఆరిఫ్ భీంగల్ నాయకులు మండల అధ్యక్షుడు దొనకంటి బాలభాగత్ మల్లెల ప్రసాద్ రెహమాన్ సిద్ధికి బాబా పూర్ సర్పంచ్ అజీజ్ బాబాపు ఎంపీటీసీ సుర్జీలు భీంగల్ మండల్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై అంబేద్కర్ చౌరస్తా నుంచి శోభయాత్రలో పాల్గొనడం జరిగింది

# నేడు అంతర్జాతీయ ఉపాధ్యా య దినోత్సవం...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం మనం గురువు యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. విద్య అనేది దీపం వెలిగించే గురువులు పట్ల మనం గౌరవం కృతజ్ఞత చూపాలి. సమాజం అభివృ ద్ధిలో ఉపాధ్యాయులు ఉన్నత స్తంభాలు వారిని గౌరవించడం మన బాధ్యత ప్రతిసంవత్సరం అక్టోబర్ 5వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ ఉపా ధ్యాయ దినోత్సవ జరుపుకుం టారు. ఈ దినోత్సవం ద్వారా విద్యారంగంలో గురువుల కృషికి గౌరవం తెలుపడం వారి పాత్రను గుర్తించడం మరియు విద్యా వ్యవస్థలో ఉన్న సవా ళ్లపై చర్చించడం చర్చించడం దీని ఉద్దేశం. యునెస్కో మరియు ఐ ఎల్ ఓ కలిసి 1966 అక్టోబర్ ఐదు సిపార్సు పత్రం ఆమోదించారు ఈపత్రం ఉపాధ్యాయుల హక్కులు బాధ్యతలు శిక్షణ నియామకా లు , పని పరిస్థితుల గురించి సూచనలు చేసింది. దీన్ని గుర్తు చేసుకోవడానికి 1994 నుండి అక్టోబర్ ఐదు న అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నారు. గురుదేవోభవ అనే భారతీయ సూత్రం తల్లిదండ్రుల తర్వాత గురువుకు ఉన్నత స్థానాన్ని ఇచ్చింది ఒక మంచి గురువు ఒక తరం జీవితాన్ని మార్చగల డు. ఈదినోత్సవంయొక్కలక్ష్యాలను గమనిస్తే ఉపాధ్యాయుల కృషినిగుర్తించడంవిద్యానాణ్యతను మెరుగుపరచడానికి ప్రభుత్వాలు విద్యాసంస్థలు కలిసి కృషి చేయాలని ప్రేరేపించడం, ఉపాధ్యాయుల శిక్షణ వేతనాలు హక్కుల పరిరక్షణపై దృష్టి సారించడం, సమాజంలో గురువు వృత్తికి గౌరవాన్ని పెంచడం మహాత్మా గాంధీ డాక్టర్ రాధాకృష్ణ ఏపీజే అబ్దుల్ కలాం వంటి మహనీ యులు విద్యా విలువలు మరియు మానవతా బోధన ద్వారా గురువులను ఆత్మను ప్రతిబింబించారు. మీరు జీవి తం మనకు విద్య అంటే ఉద్యోగం కాదు సేవ అనే గుర్తుచేస్తుంది.

## రేపు గాంధానికి మాజీమంత్రి హరీష్ రావు రాక



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** ఆదివారం కామారెడ్డి జిల్లా గాంధారికి మాజీ మంత్రి హరీష్ రావు పర్యటన నిర్వహిస్తున్నట్లు ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్ రెడ్డి శనివారం ఒకడు ప్రకటనలో తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు గాంధారిలో సొసైటీ నుండి హరేలే గార్డెన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యకర్తల సమావేశంలో పలువురు ఇతర పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## పున్న సైదులు కు ఘన సత్కారం !!



**మునుగోడు/చండూరు అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో , దేవాలయ గుడి చైర్మన్ తేలు కుంట్ల జానయ్య గారిచే సన్మానం పొందిన పున్న సైదులు, ఈ కార్యక్రమంలో చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరి బాబు , ఆర్యవైశ్య మహాసభ నల్లగొండ జిల్లా అధ్యక్షులు తేలు కుంట్ల చంద్రశేఖర్, సముద్రాల వెంకన్న, బూరుగు శ్రీనివాసులు ,లక్ష్మీనారాయణ పాల్గొన్నారు..

## వై పాలెంలో 400 ఆటోలతో భారీ ర్యాలీ

ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం – పాల్గొన్న నూకసాని బాలాజీ , ఎరిక్షన్ బాబు







**యర్రగొండపాలెం అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలో నిర్వహించిన ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ , నియోజకవర్గ టీడీపీ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. శనివారం రోజు సందర్భంగా పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నుండి ఆర్ టి సీ బస్టాండ్ వరకు 400 ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన సభలో ప్రసంగించారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు చే ప్రారంభించిన ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని యల్ ఇ డి స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చూసారు. నియోజకవర్గంలోని 1073 మంది ఆటో లబ్ధిదారులకు రూ.1,60,95000/- కోట్ల రూపాయల చెక్కును విడుదల చేశారు. శనివారం రోజు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, కూటమి ప్రభుత్వానికి ఆటో డ్రైవర్లు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నిర్వహించాలి. విద్యార్థులు ఇష్టంగా తినేలా చూడాలి



**యర్రగొండపాలెం అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని జడ్పీ గంజివారిపల్లి, యస్ సిజంగం వారి పల్లి , పాఠశాలలను యంఇఓ ఆంజనేయులు ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు తెలిపారు. తనిఖీ లో భాగంగా పాఠశాలల అన్నీ రికార్డులు , రిజిస్టర్ లు పరిశీలించారు. పాఠశాలలలో రికార్డులు సక్రమంగా నిర్వహించాలని హెచ్యమ్యస్,ఉపాధ్యాయులను ఆదేశించారు అన్ని పాఠశాలల్లో విద్యార్థులు విద్యార్థిమిత్ర కిట్లతో , పాటు ప్రతి రోజు యూనిఫామ్ వేసుకొనేలా చూడాలన్నారు. విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి హోలిస్టిక్, ప్రోగ్రెస్ కార్డులలో ఆన్లైన్ లో ఫలితాలు పూర్తి చేయాలనీ తెలిపారు. విద్యార్థి ప్రగతి పత్రాలు విద్యార్థులకు యివ్వాలనీ ఆదేశించారు. ప్రతి విద్యార్థికి మార్కులు తెలపాలని ఆయన కోరారు. గంజివారిపల్లి హై స్కూల్, ప్రైమరీ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా మెరుగ్గా, విద్యార్థులు ఇష్టంగా తినేలా చూడాలి అని యంఇఓ వంటివారిని ఆదేశించారు .మధ్యాహ్న భోజనపథకం , టాయిలెట్ రూమ్ ల నిర్వహణ , పచ్చదనం పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలనీ రికార్డులు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలనీ , ఎక్కడైనా అవకతవకలు జరిగితే శాఖాపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. విద్యార్థుల సామర్థ్యాలు , నైపుణ్యాలు సంతృప్తికరంగా వుందన్నారు. ఇంకా మెరుగు పడాలని కోరారు .మండలంలో పరీక్షలు నిర్వహణ , పరీక్షా ఫలితాలు ఆన్ లైన్ , విద్యార్థుల స్థాయి పరిశీలనకు మండల కమిటీలు ఏర్పాటు చేశామనీ వారు పరిశీలనకు వచ్చినప్పుడు అన్ని రకాల రిజిస్టర్లు సక్రమంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు సుబ్బారెడ్డి, సుబ్రమణ్యం, సంకీర్తన, మల్లిఖార్జున,ఉపాధ్యాయులు శ్రీకాంత్, వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తోట బాబ్జి ని పలకరించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన మురళిరాజు



**ప్రత్తిపాడు అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** ధర్మవరం గ్రామానికి చెందిన తోట బాబ్జి భవాని మాల లో 29 తేదీన విజయవాడ పాదయాత్ర వెళ్ళేటప్పుడు రోడ్డు మార్గ మధ్యలో యాక్సిడెంట్ జరిగింది వారితో వెళ్లిన భవానీలు ఫోన్ చేసి మురళిరాజు చెప్పిన వెంటనే బాబ్జి ని ఫోన్లో పలకరించిన లిమురళిరాజు ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన తోట బాబ్జి ఇటీవల కాలంలో కాకినాడ జనరల్ హాస్పిటల్ లో కాలు కి ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది వారిని పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్స్ ను సంప్రదించి ఖర్చులు నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి బాబ్జి కి వారి కుటుంబాలకు ధైర్యం చెప్పి బాబ్జి తొందరగా కోలుకోవాలని మురళిరాజు అన్నారు ఆ నిరుపేద కుటుంబాలకు ఏ కష్టం వచ్చిన అండగా ఉంటానని భరోసా కల్పించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో దోమలంక బాబ్జి నానిపల్లి వెంకన్న ముఖ్య నాయకులు

# గోకవరం దేవిచౌక్‌లో కనకదుర్గమ్మ నూతన రథం వైభవంగా ప్రారంభం



భక్తి శ్రద్ధలతో 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రథం కంబాల శ్రీనివాసరావు దంపతులు ప్రారంభం

అక్టోబర్ 05 న అంగరంగ వైభవంగా రథోత్సవం నిర్వహణ వేలాది భక్తులకు ఆహ్వానం

**గోకవరం, అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం లో దేవిచౌక్ శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారికి నూతన రథం సిద్ధమై భక్తి వాతావరణంలో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ రథాన్ని అమ్మవారి పరమ భక్తులు, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు, శ్రీమతి పద్మావతి దేవి గంగరత్నం దంపతులు శనివారం మధ్యాహ్నం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవిచౌక్ అమ్మవారి కమిటీ సభ్యులు, సేవకులు, రామసేన నాయకులు, ప్రాంతీయ ప్రముఖులు, పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి నూతన రథం దర్శనానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు "జై కనకదుర్గమ్మ తల్లి" నినాదాలతో ప్రాంతమంతా మార్మోగించారు.

**అద్భుతమైన కళాత్మక రథ నిర్మాణం**

కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, "గత ఏడాది అమ్మవారికి స్వంత రథం నిర్మించాలని సంకల్పించాం. ఈ సంవత్సరం మే నెలలో పనులు ప్రారంభించి, తంటికొండ రోడ్డులోని సీఎండీ లే అవుట్‌లో ప్రత్యేక షెడ్ ఏర్పాటు చేసి నిర్మాణం చేపట్టాం," అన్నారు. మొదట



15 లక్షల వ్యయంతో ప్రారంభమైన రథ నిర్మాణం, ఆరునెలల శ్రమతో మొత్తం 50 లక్షల రూపాయల వ్యయంతో పూర్తి చేశారు. ఈ వ్యయాన్ని స్వయంగా కంబాల శ్రీనివాసరావు భక్తిగా సమర్పించుకున్నారు. రథ నిర్మాణంలో ఐదుగురు శిల్పులు (బ్రహ్మలు), 10 మంది సహాయకులు ఆరునెలల పాటు అహర్నిశలు కృషి చేశారు. సోమిని కర్ర 4 టన్నులు, టేకు కర్ర 4 టన్నులు, ఐరన్ సెన్ 3 టన్నులతో నిర్మించిన ఈ రథం మొత్తం 12 టన్నుల బరువుతో 22 అడుగుల ఎత్తులో అద్భుతంగా రూపొందింది. రథం ఇరువైపులా 108 దేవతామూర్తుల శిల్పాలు, హంసలు, ఏనుగులు, చిలకల చెక్కచిత్రాలు అద్భుతంగా చెక్కబడి కళాత్మక శోభను నింపాయి.



**రథోత్సవానికి అద్భుత వేడుకలు**

కంబాల శ్రీనివాసరావు వివరించారు: "అక్టోబర్ 05వ తేదీ ఉదయం 6 గంటల నుండి రథానికి శిఖర ప్రతిష్ఠాపన, ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహిస్తాం. సాయంత్రం 4 గంటల నుండి విద్యుత్ కాంతులతో, బోనం, బేతాళ, కేరళ నృత్యాలతో, మంగళ వాయిద్యాలతో డైవర్స్ కాలనీ నుండి ప్రధాన రహదారి మీదుగా శివాలయం వరకు రథోత్సవం ఘనంగా జరుగుతుంది," అని చెప్పారు. భక్తులందరూ తరలివచ్చి అమ్మవారి రథోత్సవాన్ని దర్శించుకోవాలని కంబాల శ్రీనివాసరావు దంపతులు మనసారా కోరారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, దేవిచౌక్ కమిటీ సేవకులు, పలు ప్రాంతాల భక్తులు పాల్గొని అమ్మవారి రథ దర్శనం చేశారు.

# నెరవేరిన మరో హామీ ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని ప్రారంభించిన అయ్యన్న సీఎం రమేష్ కొల్లు రవీంద్ర కలెక్టర్



**అనకాపల్లి జిల్లా నర్సీపట్నం అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆటో డ్రైవర్ల సేవలో అను కార్యక్రమాన్ని రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణ న్ నర్సీపట్నం జనసేన ఇంచార్జ్ రాజాన వీర సూర్య చంద్ర విచ్చేసి ఉన్నారు అనంతరం అయ్యన్న మాట్లాడుతూ నెరవేరిన మరో హామీ ఆటో డ్రైవర్ల సేవలో అని ఆటో రిక్షా మ్యాక్స్ క్యాబ్ మోటర్ క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి 15000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని వీటిని ఆటో కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అన్న మాట ప్రకారం ప్రతి పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు అనంతరం ఆటో ర్యాలీ ఏర్పాటు చేయగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ఆటో నడిపి అందర్నీ అలరింప చేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఆటోడ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

# గ్రూప్ 2 లో సత్తా చాటిన బాబాపూరూ యువకుడు



**బాల్కొండ నియోజకవర్గం అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం బాబాపూర్ గ్రామానికి చెందిన బేతాళ త్రివేధ్ కుమార్ తండ్రి పేరు బేతాళ గంగాధర్ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలలో ప్రతిభా పాటవాలను ప్రతిభతో ప్రదర్శించి ఈ రోజు విడుదల చేసిన ఫలితాలలో 328 ర్యాంక్ సాధించి మండల పంచాయతిఅధికారి ( %పీూ%) పోస్ట్ కు ఎంపికయ్యారు.. త్వరలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ఎంపిక పత్రాల్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు బాబా పూర్ యువకుడు %ఎజూశీ% సాధించడం వలన గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు బంధువులు గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

# కొండాపూర్?లో హైడ్రా కూల్చివేతలు...

రూ. 3 వేల 600 కోట్ల విలువైన 36 ఎకరాల భూములు సేఫ్ !




**రంగారెడ్డి అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్‌లో మరోసారి హైడ్రా కూల్చివేతలు మొదలయ్యాయి. - కొండాపూర్‌లో 36 ఎకరాల్లో నిర్మాణాలను కూల్చివేశారు. భారీ బందోబస్తు మధ్య ఆక్రమణలను తొలగించారు, కొండాపూర్‌లో సర్వేనెంబర్ 59లో ప్రభుత్వ భూములు ఉన్నాయి. 12 మంది రైతుల ఆధీనంలో ఎన్నం భూములు ఉన్నాయి. రూ. 3 వేల 600 కోట్ల విలువైన ఆస్తులని ప్రభుత్వం చెబుతోంది. 60 ఏళ్లుగా తమ ఆధీనంలోనే భూములున్నాయని రైతులు చెబుతున్నారు. -భూములను కాపాడుతూ వచ్చామనేది రైతుల వాదన. రంగారెడ్డి జిల్లా కోర్టులో రైతులకు అనుకూలంగా తీర్పు వచ్చింది. హైకోర్టులో ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు రావడంతో హైడ్రా రంగంలోకి దిగింది. కొండాపూర్?లోని భిక్షపతి నగర్?లో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి.

**కొండాపూర్?లో హైడ్రా కూల్చివేతలు...**

కొండాపూర్?లోని భిక్షపతి నగర్?లో కూల్చివేతలు చేపట్టిన హైడ్రా ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న హైడ్రా సిబ్బంది. పోలీస్ బందోబస్త్ నడుమ కూల్చివేతలు చేపట్టిన హైడ్రా కూల్చివేతల వద్దకు మీడియాను కూడా అనుమతించని పోలీసులు. రెండు కిలోమీటర్ల దూరంలోనే మీడియాను, స్థానికులను పోలీసులు అడ్డుకున్నారు.

# దసరా ఉత్సవాల సందడి మామిడాడను భక్తి, భవ్యత, ఉత్సాహంతో నింపింది



ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ తక్షణమే ప్రకటించాలి' ఐటీడీఏ ముట్టడికి పిలుపునిచ్చిన ఆదివాసీ జేఏసీ నాయకులు

**రంపచోడవరంనియోజకవర్గం, అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా దేవి పట్నం మండలం 2025 మెగా డీఎస్సీ (టీచర్ రిక్రూట్‌మెంట్)లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు తీరుతో ఆదివాసీ నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రత్యేక ఆదివాసీ డీఎస్సీని వెంటనే ప్రకటించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్, ఆదివాసీ హక్కులు %-% ఉద్యోగాల సాధన కమిటీ సలహాదారు తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం దేవారం గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలోని రామాలయంలో శనివారం నిర్వహించిన ఆదివాసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి కమిటీ డివిజన్ ప్రెసిడెంట్ మడి మురళి దొర అధ్యక్షత వహించారు.

**తెల్లం శేఖర్ మాట్లాడుతూ**

ఎన్నికల ముందు అరకులో సీఎం ఇచ్చిన హామీ ప్రకారం, జీయో నంబర్ 3 పునరుద్ధరించి, స్థానిక ఆదివాసీ నిరుద్యోగులతోనే 100 శాతం ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటికీ ఆ హామీ అమలుకాలేదు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలి," అని ఆయన డిమాండ్ చేశారు.

**అతను మరింతగా పేర్కొంటూ**

షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ప్రత్యేక నియామకాల చట్టం రూపకల్పనకు టీఎసి (ట్రైబల్ సెలెక్టింగ్ కమ్యూనిటీ) ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం స్పందించకపోతే, ఆదివాసీ జేఏసీ శాంతియుత ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తుంది. ఆదివాసీ హక్కులు, ఉపాధి కోసం ఏకతాటిపైకి రావాల్సిన సమయం ఇదే," అని పిలుపునిచ్చారు. అలాగే ఆయన 1/59, 1/70 చట్టాలు, అటవీ హక్కుల చట్టం (ఎన్.ఆర్.ఎ), పెసా చట్టం, మరియు 2013 పోలవరం భూసేకరణ చట్టంను కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న అనేక సామాజిక, విద్యా, భూసంబంధ సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ నెల 13వ తేదీన రంపచోడవరం ఐటీడీఏ వద్ద భారీ ముట్టడికి ఆదివాసీ నిరుద్యోగులు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంస్థలు ఏకతాటిపైకి రావాలి. ఇది మన హక్కుల సాధన కోసం చారిత్రాత్మక దశగా మారుతుంది," అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మిర్తివాడ సాయికిరణ్ రెడ్డి (మండల ప్రధాన కార్యదర్శి), మిర్తివాడ సూరారెడ్డి, చవలం విద్యాసాగర్ (మండల ప్రెసిడెంట్), సారపు నవీన్ కుమార్ (మండల కోశాధికారి), కారం రంగారావు దొర, కుంజం శ్రీనివాసు దొర, కొమరం గణేష్ దొర, తుర్రం రమేష్ దొర, తుర్రం రామకృష్ణ దొర, సంధ్య తదితరులు పాల్గొన్నారు. "ఆదివాసీ హక్కుల సాధనకై ఐటీడీఏ ముట్టడి %-% అక్టోబర్ 13న దేవీపట్నం నుంచి భారీ ర్యాలీ!"

# మామిడాడలో దుర్గామాత భారీ ఊరేగింపు ఉత్సాహంగా, అంగరంగ వైభవంగా దసరా వేడుకలు

**గోకవరం, అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా,జగ్గంపేట మండలం మామిడాడ గ్రామంలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం నాడు దుర్గాదేవి అమ్మవారి భారీ ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామం మొత్తం జయజయధ్వానాలతో మార్మోగిపోయింది. అమ్మవారి దివ్యరూపాల దర్శనానికి ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చారు. గత పదకొండు రోజులుగా అమ్మవారికి ప్రతిరోజు భిన్న రూపాలలో అలంకారాలు, పూజా కార్యక్రమాలు, భజనలు, ఎంకన్న బాబు పాటలు, కోలాటాలు నిర్వహించడం జరిగింది. గ్రామంలోని మహిళలు, యువత, చిన్న పిల్లలు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. భవానీలు నడిచే యాత్రగా ఈసారి ప్రత్యేకంగా విజయవాడ దుర్గామాత దర్శనం కోసం పెద్ద ఎత్తున మామిడాడ భవానీలు బయలుదేరారు. కొంతమంది భక్తులు నడకయాత్రగా వెళ్ళగా, మరికొంతమంది వాహనాల ద్వారా విజయవాడ చేరుకున్నారు. విజయవాడలో ఈసారి ఏర్పాట్లు అత్యంత



సక్రమంగా ఉన్నాయని భవానీలు సంతోషం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ "పిల్లలకు పాలు, పెద్దలకు వాటర్ బాటిల్స్, ప్యాకెట్లు అందించడమే కాకుండా వృద్ధులు, మహిళలు ఇబ్బంది పడకుండా



ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేశారు. పోలీసులు, వాలంటీర్లు కలిసి అద్భుతంగా సేవలు అందించారు," అని వివరించారు. మామిడాడలో ఊరేగింపు సందర్భంగా గ్రామ యువత, మామిడాడ యూత్, ఆటో యూనియన్ సభ్యులు, కమిటీ పెద్దలు, పొలిటికల్ నాయకులు, పిల్లలు, మహిళలు ు అందరూ కలిసి ఉత్సవాన్ని నిజమైన సాంప్రదాయ వైభవంగా మార్చారు. భారీ ఎండలో కూడా భక్తుల ఉత్సాహం తగ్గకపోవడం విశేషం. ఊరేగింపుతో పాటు సంతర్పణ కార్యక్రమం కూడా ఘనంగా జరిగింది. కమిటీ సభ్యులు మాట్లాడుతూ, "ఈసారి అమ్మవారి సేవలో గ్రామం అంతా ఏకతాటిపైకి వచ్చింది. అమ్మవారి దయతో ప్రతి ఇంటా ఆనందం, శాంతి నెలకొనాలి" అని ఆకాంక్షించారు.

# గోమాతకు అంతిమ సంస్కారాలు



**బెల్లంపల్లి అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని టేకులబస్తికి చెందిన ఒక ఆవు శుక్రవారం సాయంత్రం అనారోగ్యానికి గురి అయింది. విషయం తెలుసుకున్న బెల్లంపల్లి గోరక్ష విభాగ్ బండారి అశోక్ యాదవ్ వెంటనే స్పందించి గోమాతకు చికిత్స చేపిస్తున్నారు. ఐనప్పటికి ఆగోమాత చికిత్స పొందుతూ శనివారం ఉదయం శివైక్యం అయినది. ఆగోమాతకు స్థానిక టేకులబస్తికి చెందిన కచ్చకాయల వంశీకృష్ణ అలాగే బస్తీ యూత్ సభ్యులు అందరూ కలిసి అంతిమ సంస్కారాలు శాస్త్రోత్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి విశ్వ హిందూ పరిషత్ ఉపాధ్యక్షులు పెట్టం అశోక్, బెల్లంపల్లి గోరక్ష విభాగ్ బండారి అశోక్ యాదవ్, యూత్ లీడర్ కచ్చకాయల వంశీకృష్ణ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు...

# ఈ నెల 7 జల్సే సిరాతుల్ నబీ మశిరా పోస్టర్ ఆవిష్కరణ



**బాల్కొండ నియోజకవర్గం అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ పట్టణ కేంద్రంలోని జామితే ఉల్మా భీమ్‌గల్ బాబాపూర్, వారి కమిటీ ఆధ్వర్యంలో జల్సా సిరాతున్ నబి సళ్ళల్లహు అలిహి వేసళ్ళం ఇస్లాహ్ నాత్యయ మశిరా పోస్టర్ ను మతగురులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మూఫ్తీ షౌకత్ బేగ్ సహేబ్, మాట్లాడుతూ ,ఈనెల 7 మంగళవారం రోజున రాత్రి 8 గంటలకు నిర్వహించే జల్సా సిరాతున్ నబి సళ్ళల్లహు అలిహి వేసళ్ళం ఇస్లాహ్ నాత్యయ మశిరా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుండి మూఫ్తీ తారీక్ జమీల్ కాస్మి అలాగే నిజాంబాద్ జిల్లా నుండి మౌలానా సమీఉల్లా, జనాబ్ అశ్వక్ అసఫీ, ఈ కార్యక్రమాన్ని భీమ్‌గల్ మండల మత గురువుల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి వేల్పూర్, కమ్మర్ పల్లి, మోర్తాడ్, సిరికొండ, వివిధ మండలాల గ్రామాల నుండి ముస్లిం యువత పేద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్సా కమిటీ అధ్యక్షుడు హాఫిజ్ ఫహీం, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు అంజుమ్ అలీ, హాఫిజ్ సహేబ్, హాఫిజ్ జలాల్, హాఫిజ్ సిరాజ్ సహేబ్, ఆఫీస్ రియాజ్, మౌలానా తౌఫిక్ సహేబ్, మోసిన్, మౌసన్ మూసా, హసీబ్ ఖురేషి, అమీర్, రిపోర్టర్ సయ్యద్ అత్తరుద్దీన్, మొహమ్మద్ ముఖిద్ అఖండ భూమి రిపోర్టర్ రాఫై, నవాబ్, అదనాన్, రహీం, నేహాల్, మండలంలోని వివిధ మసీదుల మత గురువులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో అక్రమ కట్టడాలు కూల్చకపోతే ఉద్యమాన్ని ముమ్మరం చేస్తాం"ు ఆదివాసి సంక్షేమ పరిషత్ హెచ్చరిక




**రంపచోడవరంనియోజకవర్గం, అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా కుక్కునూరు మండల కేంద్రంలో ఏజెన్సీ భూభాగాల్లో పెరుగుతున్న అక్రమ కట్టడాలను తక్షణమే తొలగించకపోతే, ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను హెచ్చరించారు. కుక్కునూరు మండల కేంద్రంలో శనివారం జరిగిన ఆదివాసి సంక్షేమ పరిషత్ మరియు ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ు "భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ఆదివాసులకు ప్రత్యేక హక్కులను ఇచ్చింది. కానీ ప్రభుత్వం, అధికారులు ఈ చట్టాలను నిర్లక్ష్యం చేస్తూ మైదాన ప్రాంతాల విధానంతో ఏజెన్సీని పాలిస్తున్నారు," అని మండిపడ్డారు.

**కుంజా శ్రీను మాట్లాడుతూ**

"వన్ సెవెంటీ (1/70) చట్టం అమలులో ఉన్న భూభాగాల్లో నాన్-ట్రైబల్స్ విచ్చలవిడిగా వలస వచ్చి, కుక్కునూరు మండల కేంద్రం సహా ఏజెన్సీ ప్రాంతాలను ఆక్రమించి అక్రమ కట్టడాలు కడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో ఈ కట్టడాలు కొనసాగుతున్నాయి," అని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు పరిధిలోని ముంపు ప్రాంతాల్లో కూడా నాన్-ట్రైబల్స్ తప్పుడు పద్ధతుల్లో ప్రభుత్వ భూములు, ఆదివాసి భూములు కబ్జా చేసి నష్టపరిహారం పొందారని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "కొన్ని అధికారులు కమిషన్లకు లోబడి కోట్లు రూపాయలు ప్రభుత్వ ధనాన్ని దోచి నాన్-ట్రైబల్స్‌కు లాభం చేకూర్చారు," అని ఆరోపించారు. "ఆదివాసి రిజర్వేషన్ సీట్లలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు చట్టాలను అమలు చేయించడంలో విఫలమవుతున్నారు. అదే బలహీనతను ఉపయోగించి అధికారులు, నాన్ - ట్రైబల్స్ కుమ్మక్కై ఏజెన్సీలో చట్ట విరుద్ధంగా ఎన్.ఓ.సి ధ్రువపత్రాలు జారీ చేస్తున్నారు," అని అన్నారు. అంతేకాకుండా విద్యుత్ శాఖ అధికారులు కూడా అక్రమంగా వ్యాపారాలు చేస్తున్న వారికి మీటర్లు జారీ చేయడం చట్ట విరుద్ధమని కుంజా శ్రీను ప్రశ్నించారు. "గౌరవ న్యాయస్థానాలు ఇచ్చిన ఆదేశాలు మరియు ఆదివాసి చట్టాల ప్రకారం కుక్కునూరు ఏజెన్సీ పరిధిలోని అన్ని అక్రమ కట్టడాలను తక్షణమే తొలగించాలని మేము డిమాండ్ చేస్తున్నాం. లేకపోతే ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుంది," అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నూతన మండల కమిటీని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూరం సంజీవరావు, నాయకులు సరియం ప్రసాద్, పోడియం వేణు, పైదా బుర్రయ్య, బిట్ట శివలింగయ్య, జెట్టి రఘుబాబు, పైదా చిన్నబాబు, కూరం ప్రసాదు, తురసం నరసింహారావు, వెలకం అశోక్ కుమార్, కుంజ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం జాతీయ వార్షిక వారోత్సవాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలోని దోమకొండ మండలంలో గల చింతమన్ పల్లి గ్రామ శివారులో అమ్మా చాయ్ టీ, కాఫీ,హోటల్ ప్రాంగణంలో సమాచారకు చట్టం 2005 20వ వార్షిక జాతీయ వారోత్సవాలను సహ చట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ. అక్టోబర్ 05-2025 నుండి అక్టోబర్ 12-2025 వరకు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరంలో కూడా సమాచార హక్కు చట్టం 2005 జాతీయ వారోత్సవాలను నిర్వహించ బోతున్నామని తెలియజేశారు. ఈ జాతీయ వారోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె రామకృష్ణ రావు గారు కూడా ఒక ప్రత్యేక లేఖ **U. O. Notice No: 8432/GPM&AR/2025. Dated:**01-10-2025 ను అన్ని జిల్లా కలెక్టర్లకు పంపించడం జరిగింది . ఈ లేక అనుసారంగా ప్రతి జిల్లాలో అక్టోబర్ 5 నుండి 12 అక్టోబర్ వరకు సమాచార హక్కు చట్ట వార్షిక వారోత్సవాలు నిర్వహించాలని తెలియజేసినారు. ఇందులో భాగంగా సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ కామారెడ్డి జిల్లా ప్రతినిధులు ఆయా జిల్లా, మండల కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను జాగృతం చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారులు కేతు రమణారెడ్డి, ఇక శ్రీనివాసరావు, కామారెడ్డి జిల్లా కార్యదర్శి ముహమ్మద్ జావిద్ ప్రతినిధులు శ్రీనివాస్ రాజు, లింగమయ్య, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

# నీరు లేక పండుగ జరుపుకొని ప్రజలు



**యాదగిరిగుట్ట అక్టోబర్ 4. (అఖండభూమి న్యూస్):** తాగడానికి నీరు లేక విజయదశమి పండుగను సైతం జరుపుకొని పరిస్థితి యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలంలోని కమటం గూడెం గ్రామంలో చోటుచేసుకుంది. ఆలస్యంగా తెలిసిన వివరాల ప్రకారం గ్రామంలోని త్రాగునీటి శుద్ధి కేంద్రం (వాటర్ ప్లాంట్) పనిచేయకపోవడంతో పండుగ పూట, ఇంటి నిండా చుట్టాలతో గ్రామ వాసులు ఇక్కట్లు పడుతూ, సమీప గ్రామాలకు వెళ్లి, (మూడు, నాలుగు కిలోమీటర్లు వెళ్లి) త్రాగునీరు తెచ్చుకున్న పరిస్థితి నెలకొన్నదని గ్రామస్తులు తెలిపారు. స్థానిక సంస్థలకు ప్రజాప్రతినిధులు లేకపోవడంతో ప్రత్యేక అధికారి, ఎంపీడీవో, డిపిఓలు, తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మా గ్రామంపై దృష్టి పెట్టి, మా సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా ఈ గ్రామ ప్రజలు కోరుతున్నారు....

# కత్తిపోట్లు కాదు - గాజు పెంకులు ...

– పాత కక్షలుతోనే ఘటన

– రౌడీ షీట్లను బైండోవర్ చేస్తాం – కామారెడ్డి ఎ ఎస్ పి బి చైతన్య రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణంలోని గురువారం అర్ధరాత్రి, శుక్రవారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో శాస్త్రి దుర్గామాత మండపం వద్ద రెండు గ్రూపుల మధ్య జరిగిన ఘటన జరిగిందని, కత్తిపోట్లు కాదని – గాజు పెంకులతో రెండు వర్గాల మధ్య జరిగిన ఘటన ప్రసార మాధ్యమాల్లో కత్తిపోట్లుగా ప్రింట్ మీడియాలో ప్రచురితం అయిందని, ఎలక్ట్రాన్ మీడియాలో టెలికాస్ట్ అయిందని, కామారెడ్డి ఏ ఎస్ పి బి చైతన్య రెడ్డి కామారెడ్డి డి.ఎస్.పి కార్యాలయంలో శనివారం 11 గంటల 30 నిమిషాలకు నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పూర్తి సమాచారం సేకరించాకే పాత్రికేయుల సమావేశం నిర్వహించామని ఆమె పాత్రికేయుల సూచించారు. కామారెడ్డి విద్యానగర్ కాలనీలో జరిగిన ఘటనలో ఎఫ్ఐఆర్ నమోదు చేశామని అన్నారు. కిరణ్ షాపుల్లా, బెల్ట్ షాపులు నడుస్తున్నాయని, ఏ ఎస్పీ చైతన్య రెడ్డిని ప్రశ్నించగా ఖచ్చితంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కామారెడ్డి డిఎస్పి పరిధిలో డాబాలు ఎక్కడైనా సిట్టింగు ఉన్నట్లయితే సమాచారం ఇవ్వాలని, సమాచారాన్ని గోప్యంగా ఉస్తామన్నారు. రాత్రి సమయాల్లో యువత గుంపులుగా ఉన్న, రాష్ డ్రైవింగ్ చేసిన కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ ఎస్ ఆర్ గార్డెన్ వద్ద పట్టుకున్న గంజా, సిరిసిల్ల బైపాస్ రోడ్లు పట్టుకున్న గంజా పై పాత్రికేయులు వివరాలు అడగగా కేసు విచారణలో ఉన్నదని తెలిపారు తెలిపారు. రామారెడ్డి మండలం రెడ్డి పేట గ్రామంలో 13 గంజాయి ప్లాంటేషన్ పట్టుకున్నామని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పలి పాయింట్లలో యువత డ్రగ్స్ అలవాటు పడుతున్నారన ప్రశ్నలకు ఎస్ హెచ్ వో లు, ఎస్సైలు పర్యవేక్షిస్తారని అన్నారు. సమావేశంలో పట్టణ సీఐ నరహరి, ఎస్సై నరేష్ పోలీస్ సిబ్బంది తధాలు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,డీసీపీ భాస్కర్ లు





**బెల్లంపల్లి అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,మంచిర్యాల డిసిపి భాస్కర్,ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు జడ్పిటిసీ,ఎంపిటిసిల ఎన్నికలు రెండు విడతలలో జరగనున్న%శీ%దున మూడో విడతలో సర్పంచ్,వార్డు మెంబర్లకు ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ జారీ చేశారు. జడ్పిటిసీ,ఎంపీటీసీ ఎన్నికలు పార్టీల పరంగా ఉన్నాయి,సర్పంచ్ ఎన్నికల లెక్కింపు అదే రోజు అక్కడే నిర్వహిస్తామన్నారు.జడ్పిటిసీ,ఎంపీటీసీ ఎన్నికల లెక్కింపు కోసం స్టాంగ్ రూముల ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహించడానికి,అలాగే లెక్కింపుకు సరిపడా పటిష్టమైన ఏర్పాట్లను ఇక్కడ పరిశీలించడం జరిగిందన్నారు.ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు వీలుగా ఉందని,అందువల్ల ఇక్కడే బెల్లంపల్లి జడ్పిటిసీ,ఎంపీటీసీ ఎన్నికల లెక్కింపు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు,పాఠశాల సిబ్బంది, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్,రూరల్ సీఐ అనోక్,తాళ్ళగురిజాల ఎస్ఐ రామకృష్ణ తదితరులు ఉన్నారు...

## చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవు:ఎస్ఐ గంగారాం




**బెల్లంపల్లి అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన గొడవకు సంబంధించి ఏడుగురు వ్యక్తులను శనివారం అరెస్టు చేసినట్లు దేవాపూర్ ఎస్.ఐ.గంగారం వెల్లడించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... శుక్రవారం సాయంత్రం సుమారుగా 5:30 గంటల సమయంలో కొండాపూర్ సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న వైన్ షాప్ వద్ద ఈ సంఘటన జరిగిందన్నారు.అచ్యుత్ రావు గూడెంకు చెందిన గూడెం రామచందర్ అక్కడ ఉండగా,దేవాపూర్ గ్రామానికి చెందిన బోర్లకుంట ప్రణయ్ జంగు అనే వ్యక్తులు డబ్బుల విషయంలో గొడవ పడుతుండగ ఈ గొడవను ఆపేందుకు ప్రయత్నించిన గూడెం రామచందర్ పైకి,బోర్లకుంట ప్రణయ్,రామ్టెంకి చంద్రయ్య,మునార్కర్ రాజేష్,కోమటి చేను గ్రామానికి చెందిన జాడి కిరణ్,దుర్గం శేఖర్,బోర్లకుంట ప్రవీణ్ అలాగే జాడి సాగర్ అనే వ్యక్తులు దాడి చేశారు.వీరు రామచందర్‌ను ఇష్టానుసారం తిట్టి,చేతులతో కాళ్లతో కొట్టి,బీరు బాటిల్‌తో కొట్టి గాయపరిచారు.అంతేకాక,చంపుతామని బెదిరించారన్నారు.బాధిత వ్యక్తి గూడెం రామచందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేటున్నట్లు దేవాపూర్ ఎస్.ఐ.గంగారం తెలిపారు.శనివారం ఆ ఏడుగురు నిందితులను అరెస్టు చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా,గతంలో కూడా నేర చరిత్ర కలిగిన నిందితుడు బోర్లకుంట ప్రణయ్ పై రౌడీషీట్ ఓపెన్ చేయబడుతుందని ఎస్.ఐ.తెలిపారు. ఎవరైనా ప్రజా శాంతికి భంగం కలిగిస్తే అట్టి వ్యక్తుల పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని,చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని దేవాపూర్ ఎస్.ఐ.గంగారం ఈ సందర్భంగా హెచ్చరించారు...

## నూతన డిజిపిని కలిసిన మందకృష్ణ....



**హైదరాబాద్ అక్టోబర్ 4. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా పదవీ బాధ్యతలు చేపట్టిన శివధర్ రెడ్డిని శనివారం నాడు హైదరాబాదులోనే ఆయన కార్యాలయంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంద కృష్ణ శివధర్ రెడ్డికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛం అందజేశారు.....

## అక్టోబర్ 06 వ తేదీ ( సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం

అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి...



**కర్నూలు ,అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** అక్టోబర్ 06 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# జగ్గంపేటలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం ప్రజల అభివృద్ధికి నిదర్శనం!

జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ లాంఛనంగా ప్రారంభం

ఆటో డ్రైవర్లకు చెక్కుల పంపిణీ "ప్రతి డ్రైవర్ కుటుంబం సంతోషంగా ఉండాలి" అని నవీన్ సంకల్పం








**గోకవరం, అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలంలో ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం రూపొందించిన "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ పథకానికి శ్రీకారం చుట్టిన వారు కాకినాడ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్. ప్రభుత్వ సేవల మాదిరిగానే పార్టీ కూడా ప్రజల పక్కన ఉండాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రారంభించిన ఈ కార్యక్రమం ప్రజల్లో విశేష ఆసక్తిని రేకెత్తించింది.

**ఆటో డ్రైవర్లతో ర్యాలీగా మండల కార్యాలయానికి చేరుకున్న నవీన్**

జ్యోతుల నవీన్ ముందుగా రావులమ్మ నగర్‌లోని టిడిపి కార్యాలయం నుండి ఆటో డ్రైవర్లతో కలిసి ఆటో నడుపుతూ ర్యాలీగా మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. ర్యాలీ అంతటా "జై చంద్రబాబు", "జై నవీన్ అన్న" నినాదాలతో ప్రాంతం మార్మోగింది. మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన నవీన్ ఆటో డ్రైవర్లకు చెక్కులు పంపిణీ చేశారు.

**డ్రైవర్ కుటుంబం సంతోషంగా ఉండాలి అదే మన లక్ష్యం**

ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అమరావతిలో ప్రారంభించిన 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది డ్రైవర్లు లబ్ధి పొందారు. జగ్గంపేట నియోజకవర్గంలో 1,688 మంది డ్రైవర్లు ఇప్పటికే ప్రయోజనం పొందారు. ఇంకా 139 మంది అనర్హుల జాబితాలో ఉన్నవారికి కూడా న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ గారికి సూచించాం" అని తెలిపారు. అతను మరింతగా చెప్పారు "ఆటో, క్యాబ్, ట్యాక్సీ నడుపుతూ కుటుంబాన్ని పోషించే ప్రతి డ్రైవర్‌కు సంవత్సరానికి రూ.15,000 ఆర్థిక సాయం కూటమి ప్రభుత్వం అందిస్తోంది. ఈ పథకం నిజంగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది," అని అన్నారు.

**డ్రైవర్లకు ఇళ్ల స్థలాలు కొత్త సంకల్పం**

ఆటో డ్రైవర్లకు సహాయం అందించేందుకు మండల కార్యాలయంలో ప్రత్యేక సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. "ప్రతి డ్రైవర్ కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా బలపడాలి. నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయించేందుకు ప్రభుత్వాన్ని మనం తప్పక ఒప్పిస్తాం" అని నవీన్ హామీ ఇచ్చారు.

**సభలో ప్రజా ఉత్సాహం పార్టీ కార్యకర్తల జోష్**

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు, అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. సభా ప్రాంగణం నినాదాలతో మార్మోగింది. ఆటో డ్రైవర్లు నవీన్ కృతజ్ఞతలు తెలుపుతూ "మా సమస్యల పరిష్కారానికి నిలువుదొక్కిన నాయకుడు" అని ప్రశంసించారు.

# ఆటో డ్రైవర్లకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

జిల్లాలో అర్హులైన 13,495 మంది ఆటో, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్ లకు "ఆటో డ్రైవర్ సేవలో" పథకం కింద ఆర్థిక సాయంగా రూ.20.24 కోట్లు జమ

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





**కర్నూలు, అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు అండగా నిలుస్తూ, జిల్లాలో అర్హులైన 13,495 మంది ఆటో, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్ లకు "ఆటో డ్రైవర్ సేవలో" పథకం కింద ఆర్థిక సాయంగా రూ.20.24 కోట్ల రూపాయలను నేరుగా వారి ఖాతాలలోకి జమ చేసిందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. విజయవాడ నుండి "ఆటో డ్రైవర్ సేవలో" పథకం ద్వారా ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,90,669 మంది ఆటో, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయంగా రూ.436 కోట్ల రూపాయల ఆర్థిక సాయం లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ కాన్ఫరెన్స్ హాల్ నుండి ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ లకు ఆటో ఫిట్నెస్ కోసం, ఆటో రిపేర్ ల కోసం, ఇన్సూరెన్స్ కోసం ఏడాదికి 15 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు..ఆటో డ్రైవర్ సేవలో " పథకం ద్వారా కర్నూలు జిల్లాలో 13,495 మంది డ్రైవర్ లకు 20 కోట్ల రూపాయలను వారి ఖాతాలో జమ చేయడం జరుగుతోందని తెలిపారు.. సొంత ఆటో ఉండడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, రేషన్ కార్డు తదితర అర్హతలు ఉంటే ఈ పథకం కింద లబ్ధి చేకూరుతుందన్నారు.. ప్రభుత్వం ఇచ్చిన డబ్బుతో ఆటో రిపేర్ లు చేయించుకోవాలని, ట్రాఫిక్ రూల్స్ సక్రమంగా పాటించి ప్రయాణికులను భద్రంగా తీసుకొని వెళ్లి డ్రాప్ చేయాలని కలెక్టర్ ఆటో డ్రైవర్ లకు సూచించారు. కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమం – అభివృద్ధి లక్ష్యంగా పరిపాలన సాగిస్తోందన్నారు.. ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికి సూపర్ సిక్స్ పథకాలు వందశాతం అమలు చేస్తున్నామన్నారు. తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. తల్లికి వందనం కొరకు ఒకటే రోజు 8 వేల కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్రం లో దాదాపు 14 వందల కోట్ల రూపాయలతో రోడ్ల రిపేర్ లు చేయించాం అన్నారు. దేశం లో 13 ఇండస్ట్రియల్ హబ్ లు ఏర్పాటు లో భాగంగా మనకు ఓర్వకల్ హబ్ ఇవ్వడం జరిగిందన్నారు.. ఓర్వకల్లు హబ్ కొరకు మూడు వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని దీని వలన జిల్లా లో మరియు రాష్ట్రం గణనీయంగా పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందన్నారు.. జైరాజ్ ఇస్పాత్ , డ్రోన్ హబ్ ,కోకోకోలా , రిలయన్స్ మొదలగు కంపెనీలు అక్కడ పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. ఆగస్టు నెల నుండి " స్త్రీ శక్తి పథకం " లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు ఆటో డ్రైవర్ ల కు నష్టం కలుగుతుందని, వారి కొరకు " ఆటోడ్రైవర్ల సేవలో " పథకం అమలు చేసి సంవత్సరానికి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతోందన్నారు. ఈ మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ తెలిపారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేక పోయినా ఈ పథకానికి 436 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రం లో దాదాపు 3 లక్షల మందికి లబ్ధి చేకూర్చడం జరుగుతోందని, కర్నూలు జిల్లా లో 13,495 ఆటో డ్రైవర్ ల కు దాదాపు 20 కోట్లు పైగా ఖర్చు చేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో ఉన్న పథకాలన్నీ సూపర్ హిట్ అయ్యాయి అన్నారు.. కేవలం ఎన్నికలో హామీ ఇచ్చినవి మాత్రమే కాకుండా హామీ ఇవ్వని వాటిని కూడా చేస్తున్నారన్నారు.. అందులో భాగంగా ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని ఎన్నికలలో హామీ ఇవ్వనప్పటికీ కూడా ఆటో డ్రైవర్లకి సహాయం అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈరోజు వారికి "ఆటో డ్రైవర్ సేవలో " పథకం కింద 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు... అర్హత ఉండి ఆటో డ్రైవర్ లకు ఎవరికైన పథకం లబ్ధి చేకూరని ఎడల వారు ఫిర్యాదు చేసే విధంగా గ్రీవెన్స్ సెల్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, వాటి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు..రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ సేవలో " పథకం ద్వారా రాష్ట్రంలోని 2,90,669 మంది ఆటో, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించేకు గాను రూ. 436 కోట్ల రూపాయలను శాంక్షన్ చేశారన్నారు.. కర్నూలు జిల్లాలో 13,495 మంది డ్రైవర్ లకు 20 కోట్ల రూపాయలను వారి ఖాతాలో జమ చేస్తున్నారని తెలిపారు... గత ప్రభుత్వం కేవలం 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేస్తే కూటమి ప్రభుత్వం 15 వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తుందన్నారు... స్త్రీ శక్తి పథకం కింద మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా బస్సులో ప్రయాణం చేసే విధంగా పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.. నాయిబ్రాహ్మణులకు ఉచితంగా సెలూన్ ఉంటే 200 యూనిట్ ల వరకు ఉచిత కరెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు... అదే విధంగా పిల్లలు చదువులకు తల్లులకు ఆర్థిక భారం కాకూడదు అనే ఉద్దేశ్యంతో ఒక కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉంటే వారందరి ఖాతాలో కూడా డబ్బు జమ చేసే తల్లికి వందనం కార్యక్రమంను తీసుకొని రావడం జరిగిందన్నారు.. నిరుద్యోగులు ఎప్పటి నుండో ఎదురుచూస్తున్న డి ఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఎంపికైన వారికి నియామక పత్రాలను కూడా అందచేయడం జరిగిందన్నారు.. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లను ఇవ్వడం జరిగిందన్నారు... దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వనంత విధంగా మన రాష్ట్రంలో పెన్షన్ లను ఇస్తున్నామన్నారు... అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ప్రతి ఏడాది 20 వేల రూపాయలు వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు... అన్న క్యాంటీన్ ల ద్వారా పేదలకు రుచికరమైన నాణ్యమైన భోజనం ఇవ్వడం జరుగుతుందన్నారు.. అనంతరం కర్నూలు జిల్లాలో అర్హులైన 13,495 మంది డ్రైవర్ లకు 20.24 కోట్ల రూపాయల మెగా చెక్కును అందచేశారు. సమావేశంలో డి సి ఎం ఎస్ చైర్మన్ నాగేశ్వర్ యాదవ్ , బొందిల్ల కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్ , రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి , విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పార్వతి , డి. టి. సి. శాంత కుమారి, జెడ్పి సి ఈ ఓ నాసర రెడ్డి , మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ ,వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు , అధికారులు మరియు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు..

# పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి

మొండి బకాయిదారులపై చర్యలు తీసుకోండి

నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం





**కర్నూల్ కార్పొరేషన్ అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** నగరపాలక సంస్థకు రావాల్సిన ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీల వసూళ్లను వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. శనివారం ఆయన స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో రెవెన్యూ, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, అడ్మిన్ మరియు అమినిటీస్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఆస్తి పన్ను రూ.96.28 కోట్లు, తాగునీటి కొళాయి చార్జీలు రూ.15.05 కోట్ల డిమాండ్ ఉందని తెలిపారు. ప్రతి విభాగాధికారి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి పన్ను వసూళ్లపై పూర్తి దృష్టి సారించాలని ఆదేశించారు. మొండి బకాయిదారులపై అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇందులో ఎటువంటి జాప్యం తగదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఇన్‌చార్జ్ ఎస్.ఈ. శేషసాయి, ఎం.ఈ. మనోహర్ రెడ్డి, ఆర్.ఓలు జునైద్, స్వర్ణలత, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలదేవస్థానానికి సూర్య కన్స్ట్రక్షన్స్ కంపెనీ మినీ బస్సు మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా ఉండవల్లిలో శ్రీశైల దేవస్థానం అధికారులకు,విరాళం





**ఉండవల్లి,శ్రీశైలం, అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం దేవస్థానానికి సూర్య కన్ స్ట్రక్షన్స్ కంపెనీ మినీ బస్ విరాళం మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా వాహనం తాళాలు అందజేత ఉండవల్లి: భక్తుల సౌకర్యార్యం శ్రీశైలం దేవస్థానానికి విజయవాడకు చెందిన సూర్య కన్ స్ట్రక్షన్స్ కంపెనీ రూ.23 లక్షల విలువచేసే 25 సీట్ల ,సామర్థ్యం గల మినీ బస్ ను విరాళంగా అందజేసింది.ఈ మేరకు ఉండవల్లి నివాసంలోమంత్రినారాలోకేష్ చేతుల మీదుగా వాహనం తాళాలను దేవస్థానం అధికారులకు అప్పగించారు.ఈ కార్యక్రమంలో సూర్య కన్ స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావుతో పాటు 20 సూత్రాల కమిటీ మాజీ ఛైర్మన్ వై.సాయిబాబు, శ్రీశైలం దేవస్థానం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ %షూ.జు.రా% కె.వెంకటేశ్వరరావు,సూపరింటెండెంట్

## వెనుకబడిన గ్రామాల అభివృద్ధి దిశగా వాడపల్లిలో ఆది కర్మయోగి అభియాన్ రెస్పాన్సివ్ గవర్నెన్స్ కార్యక్రమం ఘనంగా



**రంపచోడవరం నియోజకవర్గం, అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా వాడపల్లి పంచాయతీ వాడపల్లి గ్రామంలో ఆది కర్మయోగి అభియాన్ %-% రెస్పాన్సివ్ గవర్నెన్స్ కార్యక్రమం ఈరోజు అంగరంగ వైభవంగా జరిగింది. వెనుకబడిన గ్రామాల అభివృద్ధిని లక్ష్యంగా తీసుకుని భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి స్ఫూర్తిదాయక దిశానిర్దేశంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రోగ్రాం గ్రామ ప్రజల్లో విశేష ఉత్సాహాన్ని రేపింది. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం గ్రామాభివృద్ధి కోసం ప్రాథమిక సదుపాయాలైన రక్షిత మంచినీటి సరఫరా, గృహ నిర్మాణం, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, స్మశాన వాటిక అభివృద్ధి వంటి పలు అంశాలను గ్రామానికి అందించడం. ఈ క్రమంలో వాడపల్లి గ్రామాన్ని కేంద్ర ప్రభుత్వం దత్తత గ్రామంగా ప్రకటించడం గ్రామ ప్రజలకు మరింత గర్వకారణమైంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో బీజేపీ మండల కార్యదర్శి వలల బుల్లయ్య, బీజేపీ నాయకులు కోసు వెంకన్న దొర, సర్పంచ్ బచ్చల మంగమ్మ, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ సెక్రటరీ బంగారు రెడ్డి, సచివాలయం సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు అనేకమంది గ్రామస్థులు ఉన్నారు. గ్రామ ప్రజలు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేస్తూ, "మా వాడపల్లిని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకం" అని అభిప్రాయపడ్డారు. స్థానిక యువత కూడా ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని గ్రామ అభివృద్ధి పట్ల తమ కృతనిశ్చయాన్ని వ్యక్తం చేశారు.

## బంగారు వర్ణంలో ఆకాశం....



**ఆలేరు అక్టోబర్ 4. (అఖండభూమి న్యూస్):** శనివారం సాయంత్రం ఒక్కసారిగా ఆకాశంలో సూర్యుడు మబ్బుల మాటు నుండి బంగారు వర్ణంలో కాంతులీనుతూ కనిపించారు. ఒక్కసారిగా ఆకాశంలో బంగారు వర్ణంతో వెళుతూ రావడంతో జనం ఆకాశంలో ఏదో మార్పు జరిగిందని తమ దృష్టిని ఆకాశం వైపు మరల్చారు. అదే సమయంలో కొద్దిపాటి చినుకులు పడడంతో ప్రజలు బంగారు వర్ణాన్ని తమ చరవానిలలో బంధించారు....

# ఉమా మహేశ్వర శాస్త్రి శ్రీ అమ్మవారి ప్రధాన అర్చకులు ఉద్యోగ విరమణ సందర్భంగాఆత్మీయ సత్కారం





**శ్రీశైలం అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం అక్టోబర్4వ న వయస్సురీత్యా ఉద్యోగ విరమణ చేసిన యం. ఉమానాగేశ్వరశాస్త్రి, శ్రీఅమ్మవారి ప్రధానార్చకుల వారికి ఈ రోజు దేవస్థానం ఆత్మీయసత్కారాన్ని నిర్వహించింది. ఆలయప్రాంగణములోని అమ్మవారి ఆశీర్వచన మండపంలో ఏర్పాటు చేసిన సత్కారకార్యక్రమములో ముందుగా కార్యనిర్వహణాధికారివారు యం. శ్రీనివాసరావు ప్రారంభప్రసంగాన్ని చేస్తూ యం. ఉమానాగేశ్వరశాస్త్రి వారు చేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలక్షేత్రం దివ్యభూమి అని చెబుతూ యుగయుగాలుగా ఎందరెందరో శ్రీస్వామిఅమ్మవార్లను సేవించారన్నారు. ఈ క్షేత్రాధిదేవత అయిన శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారిని అర్చించే మహద్భాగ్యం యం.ఉమానాగేశ్వరశాస్త్రి వారికి దక్కిందన్నారు. ఎంతో పుణ్యం వల్లనే యం. ఉమానాగేశ్వరశాస్త్రి వారికి దేవస్థానంలో ప్రధానార్చకులు విధులు నిర్వహించే అవకాశం లభించి వుంటుందన్నారు. వీరు త్రికరణశుద్ధిగా ఉద్యోగబాధ్యతలను నిర్వర్తించారన్నారు. తరువాత పలువురు దేవస్థాన అర్చకులు, అధికారులు ప్రసంగిస్తూ యం. ఉమానాగేశ్వరశాస్త్రి వారి చేసిన సేవలను కొనియాడారు. చిరవగా ఉమానాగేశ్వరశాస్త్రి మాట్లాడుతూ ఎన్నో జన్మల పుణ్యఫలంగా తనకు అమ్మవారిని సేవించే భాగ్యం కలిగివుంటుందన్నారు. భక్తులందరినీ శ్రీస్వామిఅమ్మవార్లు సదా రక్షిస్తూ వుంటారన్నారు. చివరగా ఉద్యోగ విరమణ చేసిన ప్రధానార్చకులవారికి కార్యనిర్వహణాధికారి శ్రీ స్వామిఅమ్మవార్లశేషవస్త్రాలు, ప్రసాదాలు, జ్ఞాపికను అందజేయగా, వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనాన్ని చేశారు. కాగా యం. ఉమానాగేశ్వరశాస్త్రి 1991లో, పరిచారకగా నియామకాన్ని పొంది, 2003లో సహాయ అర్చకునిగా, 2009లో ముఖ్య అర్చకునిగా, 2017లో ఉపప్రధానర్చకునిగా పదోన్నతులను పొందారు. తరువాత 2022లో ప్రధానార్చకునిగా పదోన్నతి పొందడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది కూడా యం. ఉమానాగేశ్వరశాస్త్రి వారిని సత్కరించడం జరిగింది.

# ఆటో డ్రైవర్ సేవలో" పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల

నెరవేరిన మరో హామీ "ఆటోడ్రైవర్ల సేవలో"

నేడు కోరుకొండలో ఆటో డ్రైవర్లతో కలిసి ఆటో నడిపిన శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ

**రాజమహేంద్రవరం అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ. 15,000/- ల ఆర్థిక సహాయం అందజేత రాష్ట్రవ్యాప్తంగా 2.90 లక్షల లబ్ధిదారులు గుర్తింపు - రూ. 436 కోట్లు కేటాయించిన కూటమి సర్కార్‌లిభారీ ఆటో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు కల్పించడంతో నష్టపోయామంటున్న ఆటో, ట్యాక్సీ డ్రైవర్లను ఆదుకునేందుకు "ఆటో డ్రైవర్ సేవలో" పేరిట కూటమి సర్కార్ మరో పథకానికి ఇవాళ శ్రీకారం చుట్టనుంది. మేనిఫెస్టోలో పెట్టనప్పటికీ డ్రైవర్లకు సాయం అందించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ పథకాన్ని రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ , రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి లాంఛనంగా ప్రారంభించారు. భారీ ఆటో ర్యాలీలో పాల్గొన్న మన ప్రియతమ నేత శాసన సభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ . ఈ సందర్భంగా ఆటో నడిపుతూ ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీలో ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాజమండ్రి ఆర్డీవో కృష్ణ నాయక్ గారు, రుడా చైర్మన్ శ్రీ బొడ్డు వెంకటరమణ చౌదరి గారు, రాజానగరం ఎంపిడివో గారు, సీతానగరం ఎంపిడివో గారు, కోరుకొండ ఎంపిడివో గారు పాల్గొన్నారు..లి ఈ సందర్భంగా శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ప్రతీ శ్రామికుడి కష్టం తెలిసిన వ్యక్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ నిరంతరం ప్రజల కష్టాలను తీర్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ వస్తుందని అందులో భాగంగా నేడు ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ. 15,000/- ల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు.. రాజానగరం నియోజకవర్గంలో మొత్తం 1862 మంది ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు రూ. 2,79,30,000/- రూపాయలను అందజేశామన్నారు. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. పథకం కోసం రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 90 వేల 669 మంది లబ్ధిదారుల్ని గుర్తించి 436 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. వీరిలో



ఆటో డ్రైవర్లు 2 లక్షల 25 వేల 621 మంది, త్రీ వీలర్ ప్యాసింజర్ వాహనాల డ్రైవర్లు 38,576 మంది, క్యాబ్ డ్రైవర్లు 20,072 మంది, మ్యాక్సి క్యాబ్ డ్రైవర్లు 6,400 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు..

# సూపర్ జిఎస్టీ - సూపర్ సేవింగ్స్ ప్రచారం రెండవ డివిజన్లో అవగాహన కార్యక్రమం





టిడిపి సీనియర్ నాయకులు నగర ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకిరామయ్య,

రెండవ డివిజన్ అధ్యక్షులు సలాది ఆనంద్

**రాజమహేంద్రవరం సిటీ అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** పేద మధ్య తరగతి వర్గాలకు ఎన్డీయే ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిఎస్టీ 2.ఓ ను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో సూపర్ జిఎస్టీ - సూపర్ సేవింగ్స్ నినాదంతో తగ్గించిన టాక్స్ వల్ల కలిగే లబ్ధిని,రెండవ డివిజన్లో ప్రజలకు కూటమి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయడం జరిగింది. 2.ఓ క్రింద అనేకమైన స్లాబ్స్ ఏద్కెతే ఉన్నాయో మధ్యతరగతి, దిగు వ మధ్యతరగతి వారికి చాలా ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. కిరాణా సామాగ్రి గతంలో ఉన్న శ్లాబ్‌ను తగ్గించడం జరిగిందని, కొన్నింటిపై జిఎస్టీ తీసివేయడం జరిగిందన్నారు. జిఎస్టీ 2.ఓ ద్వారా ప్రతి కుటుంబానికి కూడా నెలసరి రూ. 15,000 ఆదా కానుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , అలాగే ఫైనాన్స్ మినిస్టర్ నిర్మల సీతారామన్ తీసుకున్న నిర్ణయాన్ని ఈ రోజు భారతదేశంలో ఉన్న ప్రజానీకం అందరు కూడా హర్షిస్తున్నారన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యొక్క నాయకత్వంలో ఈ రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందన్నారు. అందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నగర ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకిరామయ్య 2వ డివిజన్ అధ్యక్షులు సలాధీ ఆనంద్ యూనిట్ ఇంచార్జ్ డి నాగమణి, మిస్కా రాము, జనసేన నాయకులు విన్న వాసు ఆది బాబు, భగవాన్, చిరంజీవి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మందకోడిగా సాగుతున్న కోడుమూరు రహదారి

ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు రహదారి పనులు...

ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు, వాహనదారులు.

డోన్ ఎమ్మెల్యే సొంత గ్రామంలో దుస్థితి..

పట్టించుకోని రహదారి కాంట్రాక్టర్..

















**కర్నూలు అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** లద్దగిరి నుండి కోడుమూరుకు వెళ్లే రహదారి పనులు మందకోడిగా సాగుతున్నాయి. వాహనదారులు, ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం నందు చినుకు పడితే రహదారి అంతా చిత్తడిగా మారి వాహనదారులకు ఇబ్బందులు చవిచూస్తున్నారు. గత ఎనిమిది నెలలగా మొదలుపెట్టిన రహదారి అసంపూర్తిగా ఉండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి స్వగ్రామం నుండి నిత్యం తిరిగే వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం. సంబంధిత రహదారి కాంట్రాక్టర్లతో మాట్లాడి రహదారి పనులను త్వరిత గతిన పూర్తి చేయించి ప్రజల కష్టాలను తీర్చాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

# నందీశ్వరస్వామివారికి విశేషపూజలు



**శ్రీశైలం అక్టోబర్ 04 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానంలో త్రయోదశి ఘడియలు రావడంతో నందీశ్వరస్వామి వారికి పరోక్షసేవగా విశేషార్చన జరిపించబడుతోంది. ప్రతీ మంగళవారం రోజున మరియు త్రయోదశిరోజులలో దేవస్థానసేవగా సర్కారీసేవగా,ఈ కైంకర్యం జరిపించబడుతోంది. అయితే ప్రతి నెలలో కూడా త్రయోదశి రోజులలో అనగా శుద్ధ త్రయోదశి మరియు బహుళ త్రయోదశి రోజులలో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కూడా కల్పించబడింది. అని పేర్కొంటున్నారు అదేవిధంగా ఈ స్వామికి నానబెట్టినశనగలను సమర్పించడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పబడుతోంది. అందుకే ఈ స్వామివారికి శనగలబసవన్న అనే పేరు కూడా ప్రసిద్ధిలో ఉంది అని శాస్త్రాలు చెబుతున్నాయి

# పల్లె వెలుగు బస్సును దసరా ప్రత్యేక బస్సు పేరుతో ప్రయాణికులపై ఆర్టీసీ భారం....

**ఆలేరు అక్టోబర్ 4. (అఖండభూమి న్యూస్):** విజయదశమి పర్వదినం పూర్తయిన అనంతరం ప్రజలు తమ నివాసాలకు వెళ్లేందుకు ఆర్టీసీ యాజమాన్యం పల్లె తెలుగు బస్సులను, ప్రత్యేక బస్సులుగా మార్చి ప్రయాణికుల నుండి అదనపు చార్జీలు వసూలు చేస్తూ, జేబులు కుల్ల చేస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ప్రజాసేవ పేరుతో నిరంతరం గొప్పలు చెప్పుకుంటున్న ఆర్టీసీ యాజమాన్యం తన వాణిజ్య ధోరణికి సంఘటనే ఉదాహరణ అని అంటున్నారు. సాధారణ రోజులలో 20 రూపాయలు చెల్లించి ప్రయాణం చేసే చోట నేడు 40 రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది పల్లె వెలుగు కాదు, పల్లె దోపిడీ అని ఆరోపించారు. పండుగ పేరుతో మదనపు బస్సు నడపడం మంచి నిర్ణయం అయిన, వాటిని పల్లె వెలుగు పేరుతో చూపించి ఎక్స్ప్రెస్ చార్జీలు వసూలు చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. పల్లె వెలుగు బస్సులు నిజంగానే పల్లెలకు నడపాలి కానీ, అదనపు చార్జీల కోసం ఇతర ప్రాంతాలకు నడిపి తమను ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదని పల్లె వాసులు అంటున్నారు......

# నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ నాయకులు....





**ఆలేరు అక్టోబర్ 4. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని శారాజిపేట గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు పసుపుల శివశంకర్ కోడలు ఆలకుంట్ల అక్షర నూతన పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవ కార్యక్రమం శనివారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ కిరణ్, ఆలేరు మండల అధ్యక్షుడు బండపల్లి మహేష్ గౌడ్, తారాజుపేట గ్రామ శాఖ అధ్యక్షులు కంతి మధు, మాజీ సర్పంచ్ సిరబోయిన కృష్ణమూర్తి యాదవ్, చిన్నారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# ప్రజలపై మరోసారి బారాలు వేయనున్న ఆర్టీసీ....




**హైదరాబాద్ అక్టోబర్ 4. (అఖండభూమి న్యూస్):** ఉచిత బస్సు భారం ప్రజలపై మోపేందుకు ప్రభుత్వం మరో మారు సిద్ధం అయినట్లు సంకేతాలు వెల్లడించింది. హైదరాబాద్ నగరంలోని సిటీ బస్సుల చార్జీలను పెంచలనట్లు ఆర్టిసి సంస్థ ప్రకటించింది. ఆర్డినర్ బస్సులలో ఒకటి నుండి మూడు స్టాక్ ల వరకు ఐదు రూపాయలు, నాలుగు స్టాక్ తర్వాత పది రూపాయలు పెంచేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. పెరిగిన ధరలు అక్టోబర్ ఆరవ తేదీ నుండి అమల్లోకి వస్తాయని ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది.....

# మీ ముఖంలో కొవ్వు (ఫేషియల్ ఫ్యాట్) అధికంగా ఉందా..? అయితే ఇలా చేయండి, సమస్య తగ్గుతుంది..!



అధిక బరువు అనేది ప్రస్తుతం చాలా మందికి అతి పెద్ద సమస్యగా మారింది. బరువు పెరిగేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. కానీ అధికంగా ఉన్న బరువును తగ్గించుకునేందుకు మాత్రం చాలా కష్టపడాల్సి వస్తోంది. అయితే కొందరికి శరీరం అంతా బాగానే ఉంటుంది, అన్ని భాగాలు సన్నగా సరిగ్గానే ఉంటాయి, కానీ ముఖం మాత్రం కొవ్వుతో ఉంటుంది. దీన్నే ఫేషియల్ ఫ్యాట్ అంటారు. బరువు అధికంగా ఉన్నవారికి కూడా ఈ సమస్య ఉంటుంది. ఫేషియల్ ఫ్యాట్ వచ్చేందుకు పలు కారణాలు ఉంటాయి. అధికంగా బరువు ఉన్నవారిలో సహజంగానే ముఖంలో కొవ్వు పేరుకుపోతుంది. దీంతో ఫేషియల్ ఫ్యాట్ సమస్య వస్తుంది. ముఖం నిండా చర్మం కింద కొవ్వు పేరుకుపోవడం వల్ల ఇలా జరుగుతుంది. కొందరికి శరీరంలో ద్రవాల శాతం అధికంగా ఉంటుంది. దీని వల్ల ముఖం ఉబ్బిపోయి కనిపిస్తుంది. దీన్ని కూడా ఫేషియల్ ఫ్యాట్ సమస్యగానే భావించాలి. ఉప్పును అధికంగా తీసుకున్నా, నీళ్లను సరిగ్గా తాగకపోయినా ఇలా జరుగుతుంది.

**కారణాలు ఇవే..**

కొందరికి వంశ పారంపర్య కారణాల వల్ల కూడా ముఖంలో కొవ్వు చేరుతుంది. పుట్టుకతోనే కొందరికి ఈ సమస్య వస్తే, కొందరికి వయస్సు మీద పడ్డాక వస్తుంది. ముఖ్యంగా ముఖంలో ఉండే ఎముకల నిర్మాణం వల్ల కూడా ఇలా జరుగుతుంది. దవడ ఎముక ఇందులో ముఖ్య పాత్ర పోషిస్తుంది. దీని నిర్మాణం సరిగ్గా లేకున్నా కూడా ముఖంలో కొవ్వు పేరుకుపోతుంది. వయస్సు మీద పడడం వల్ల కండరాల శాతం తగ్గి కొవ్వు చేరుతుంది. దీని వల్ల కూడా ముఖంలో కొవ్వు చేరుతుంది. హైపోథైరాయిడ్ సమస్య ఉన్నవారిలో, హార్మోన్ సమస్యలతో బాధపడుతున్న మహిళల్లో ఇలా ముఖం వాపులకు గురై కనిపిస్తుంది. నిద్రలేమి సమస్య వల్ల కూడా ఇలా జరుగుతుంది. రోజూ తగినన్ని గంటలపాటు నిద్రించకపోతే శరీరంలో కార్టిసాల్ లెవల్స్ పెరిగిపోతాయి. దీని వల్ల బరువు పెరుగుతారు. ఫలితంగా ఫేషియల్ ఫ్యాట్ సైతం వస్తుంది. మద్యం ఎక్కువగా సేవించే వారిలో క్యాలరీలు అధికంగా చేరుతాయి. డీహైడ్రేషన్ బారిన పడతారు. దీని వల్ల శరీరంలో ద్రవాల శాతం పెరిగిపోతుంది. ఫలితంగా ముఖం వాపులకు గురై కనిపిస్తుంది. దీన్ని కూడా ఫేషియల్ ఫ్యాట్ అనే అంటారు.

**ఈ ఆహారాలను తీసుకోవాలి..**

ఫేషియల్ ఫ్యాట్ వచ్చిన వారు ముఖానికి సంబంధించిన వ్యాయామాలను చేస్తుండాలి. శారీరక వ్యాయామాలు చేయడం వల్ల బరువు తగ్గుతారు. దీంతో ఆటోమేటిగ్గా ముఖంలో ఉండే కొవ్వు కూడా కరిగిపోతుంది. ముఖం మళ్లీ సాధారణ రూపానికి వస్తుంది. కనుక ఈ ఆహారాలను రోజూ తింటే మేలు జరుగుతుంది.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559